RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 205 పేజీలు:08 ఆదివారం11 జనవరి2026




# నేను డాక్టర్‌ను కాదు
# కానీ సోషల్ డాక్టర్‌ను...

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని యువ కార్డియాలజిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. 'నేను మెడికల్ డాక్టర్ కాదుం కానీ సోషల్ డాక్టర్‌ను' అంటూ ఆయన ప్రారంభించారు.భారత్‌తో పాటు ఆగ్నేయాసియా దేశాల నుంచి 500 మందికి పైగా యువ కార్డియాలజిస్టులు హైదరాబాద్‌కు రావడం గర్వకారణమని అన్నారు. డాక్టర్ల వృత్తిలో నిరంతరం నేర్చుకోవడం అత్యంత కీలకం అని రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త జ్ఞానం, నైపుణ్యాలను నిర్లక్ష్యం చేస్తే కెరీర్ అంతమైనట్లేనని స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల ఆవిష్కరణలకు హబ్‌గా హైదరాబాద్ వేగంగా ఎదుగుతోందని ఆయన గుర్తుచేశారు.డాక్టర్లు సమాజంలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నారని, ప్రాణాలను కాపాడే దేవతలుగా ప్రజలు వారిని నమ్ముతారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, మెరుగైన హెల్త్ పాలసీల కోసం వైద్యులతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలతో ఆరోగ్యరంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో, డాక్టర్లు టెక్నాలజీతో పాటు మానవత్వాన్ని కూడా మర్చిపోవద్దని ఆయన పిలుపునిచ్చారు

# కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పడం ఖాయం

ప్రజా గొంతుక డెస్క్ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు.





## ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో
# చర్చకు సిద్ధమేనా?

ప్రజా గొంతుక డెస్క్ గాంధీభవన్‌లో శనివారంటీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చర్చకు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు. నిరుద్యోగుల ఉసురు తగిలి బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లు 70 పైగా స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 25వేలపైగా మెజారిటీతో గెలిచామని పేర్కొన్నారు. ఈ ఫలితాలు కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో 90శాతంపైగా మునిసిపాలిటీలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వెలువరించే వార్తా కథనాలను ఖండిస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి వార్తా కథనాలు శ్రేయస్కరం కాదన్నారు.



# ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థికసాయంగా రూ.76,312 కోట్లు ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల నిర్మాణానికి రూ.45,000 కోట్లు, హైదరాబాద్‌లో మురుగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి రూ.17,212 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# అల్మాంట్ కిడ్ సిరప్ వాడొద్దు

ప్రజా గొంతుక డెస్క్ పిల్లల కోసం వినియోగించే అల్మాంట్-కిడ్ సిరప్లో మోతాదుకు మించి ప్రమాదకర రసాయనాలు (ఇథిలీన్ గ్లైకాల్) ఉన్నట్టు గుర్తించామనీ, ఆ సిరప్ను వాడొద్దని తెలంగాణ ఔషధ నియంత్రణ మండలి (డీసీఏ) డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం ప్రజలకు సూచించారు.శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీహార్కు చెందిన ట్రిడస్ రెమెడీస్ సంస్థ తయారు చేసిన ఏఎల్ -24002 బ్యాచ్ సిరప్లలో కల్తీ జరిగినట్టు బెంగాల్లో గుర్తించారని తెలిపారు. ఈ బ్యాచ్ సిరప్ ఎవరి వద్దనైనా ఉంటే వెంటనే వాడకం ఆపేయాలని ప్రజలకు సూచించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం11
జనవరి2026



## ఇందిరమ్మ చీరల పంపిణీ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 10:మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని కొంతాన్ పల్లి గ్రామాల్లో గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రామిరెడ్డి చేతుల మీదిగా ఇందిరమ్మ చీరల పంపిణీ గ్రామ మహిళలకు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి,ఆదేశం మేరకు మరియు నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మార్గదర్శకత్వంలో ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను గ్రామ మహిళలకు అందిస్తామని సర్పంచ్ విజయ వెంకట్రాంరెడ్డి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్, వార్డ్ సభ్యులు ఆకుల భాగయ్య,గుణాల రాములు గౌడ్,వడ్ల లక్ష్మణ్,కుల వెంకటేష్, కాలకంటి వెంకటేష్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కోళ్ల

## పడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్



(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్,కి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు శ్రీశైలం ఆలయ అర్చకులు ప్రతేకపూజలు నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచిగా గెలిచిన అనంతరం మొట్టమొదటిగా.. శ్రీశైలం మల్లికార్జున స్వామిని అదేవిధంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక స్వామి దర్శించుకోవడం జరిగింది ప్రవీణ్ మాట్లాడుతూ నేను ఏ పని చేసినా.. నాకు కలిసొచ్చిన దైవం శ్రీశైల పుణ్యక్షేత్రం కాబట్టి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం జరిగిందని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. కోళ్ల పడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు శ్రీశైల మల్లికార్జున స్వామి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం జరిగినట్టుగా గ్రామ సర్పంచ్ తెలియజేయడం జరిగింది



## పెద్దపులినాగారంగ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

పేదవారికి ఇందిరమ్మరాజ్యంలోనే న్యాయం జరుగుతుంది (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. గ్రామంలో మాజీ సర్పంచ్ కావలి దశరథ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది ఇందిరమ్మ రాజ్యం అంటే.. పేదల పాలిట దైవం అంటూ.. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, 500 కే గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, లాంటి పథకాలు ఎన్నో పేదవారికి చెంద విధంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామ శాఖ అధ్యక్షులు. ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు, గణపురం రాజు, మాజీ వార్డ్ సభ్యులు కొత్తపల్లి సిద్ధులు గౌడ్, కుండే ఈశ్వరయ్య, బాబ్జాన్ ఖాన్, అన్వర్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసికఉల్లాసంపెంపొందుతాయి.



రూరల్ సీఐ,డి మధు ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం దెందుకూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ను మానసిక ఒత్తిడిని తగ్గించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని రూరల్ సీఐ,డి మధు, అన్నారు.గుర్రం సత్యం వారి ప్రాంగణంలో శనివారం రోజున క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి పండుగ ఈ క్రీడలు నిర్వహించారు.ఈ క్రీడా వేడుకలకు ముఖ్య అతిథిగా రూరల్ సిఐడి మధు హాజరై, ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను రూరల్ సిఐడి మధు పరిచయం చేసుకొని, పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రూరల్ సీఐ డి మధు మాట్లాడుతూ,క్రీడలతో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం కలుగుతాయన్నారు.శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని తెలిపారు. క్రీడలు సమన్వయం, క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, స్ఫూర్తి పోటీతత్వం,సమన్వయ ఆకర్షణీయంగా ఉందని,.క్రీడల్లో గెలుపోటములు సహజమే అయినా,క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే నిజమైన విజయం అని ఆయన స్పష్టం చేశారు బాధ్యతలతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీయం.



## చెరువు కాల్వ మరమ్మత్తులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 10:మెదక్ జిల్లా.శివంపేట మండలం,దొంతి చెరువు కాలువ నీళ్లు యాసంగి పంటల నిమిత్తం విప్పి ఆరు రోజులు అవుతుంది.ఎస్సీ కాలనీ వద్దగల కల్వర్టు కింద చెత్తాచెదారం పేరుకుపోయి చెరువు కాలువ నీళ్లు పోవడం లేదు.అక్కడున్న రైతులు ఆ చెత్తాచెదారాన్ని తీయుటకు ముందుకు రాకపోవడంతో గ్రామ ఉపసర్పంచ్ బవనగారి శ్రీనివాస్,వార్డు మెంబర్ కొదాస స్వామి,మరొక ఇద్దరి రైతులతో కలిసి అక్కడకు వచ్చి చెత్తాచెదారాన్ని తొలగించి చెరువు కాలువ నీళ్లు చిట్టిగడ్డకు పోయే విధంగా పనులు చేయడం జరిగింది.

### లోకవరం గ్రామ వాసి అత్యవసర వైద్య చికిత్సకు

## రూ.2.50లక్షల ఎల్ వోసీమంజూరు పత్రం అందజేసిన చైర్మన్ మువ్వా



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు కల్లూరు మండలం, లోకవరం గ్రామానికి చెందిన నున్నా మణి ఔ/రా నున్నా కృష్ణయ్య గారి అత్యవసర వైద్య చికిత్స కోసం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిలి సిఫారసుతో, ు+×ణజ చైర్మన్ మువ్వా విజయబాబు సహకారం తో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2. 50 లక్షల ఎల్ఓసి మంజూరు చేసింది. ఈ మేరకు భాథితురాలు కు ఎల్ఓసి మంజూరు పత్రం ు+×ణజ చైర్మన్ మువ్వావిజయబాబు అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో అత్యవసర వైద్య చికిత్స విజయవంతం కావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ పరిస్థితి తెలుసుకొని.. వెంటనే ఎల్ఓసి మంజూరు చేయించి, ఆర్థికంగా అండగా నిలిచి, ఆరోగ్య భరోసానిచ్చిన ు+×ణజ చైర్మన్ మువ్వావిజయబాబు కి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

### యూనివర్సల్ విద్యాలయం లో ఘనంగా జరిగిన

## ముందస్తు సంక్రాంతి వేడుకలు.. పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థినులు..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు స్థానిక యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం విద్యాలయం నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ టికె ప్రసన్నన్ మాట్లాడుతూ భారత దేశ సంప్రదాయ పండుగలలో సంక్రాంతి అత్యంత పవిత్రమైన, ఆనందభారతమైన పండగ అని, పంట చేతికొచ్చిన సంతోషాన్ని పంచుకునే ఈ పండగ రైతుల శ్రమకు గౌరవం తెలిపే మహోత్తర సందర్భం. ప్రకృతిలో మన అనుబంధాన్ని గుర్తుచేసే పండుగగా సంక్రాంతి నిలుస్తుందని. ఈ పండగ మనకు కష్టపడే తత్వం, సహనం, ఐక్యత, వంటి విలువలను నేర్పుతుంది. కుటుంబ సభ్యులతో కలిసి గడపటం పెద్దలను గౌరవించడం, చిన్నారులలో మంచి సంస్కారాలను పెంపొందించడం వంటి మంచి లక్షణాలు వంటి లక్షణాలు పండగ ద్వారా మనకు కనిపిస్తాయి అని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ వేడుకలలో టికే మేరీ సోఫియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే డా. వంశీకృష్ణను మర్యాద

### పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్కు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తమిళనాడు రాష్ట్ర ఎఐసిసి పరిశీలకులు, జిల్లా డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణను పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పూల బొకేతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఉమా మహేశ్వర బ్రహ్మోత్సవాల జాతర వాల్‌పేపర్‌ను ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ డా. చిక్కుడు అనురాధ, దేవాదాయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు, రాత్లావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## స్నేక్ క్యాచర్‌కు షూ బహుమతిగా ఇచ్చిన సర్పంచ్ జాను నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో ప్రజల భద్రతకై నిరంతరం సేవలందిస్తున్న స్నేక్ క్యాచర్ సుమన్ ఇటీవల పాము కాటుకు గురయ్యారు. ఒకవైపు జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తూనే, మరోవైపు గ్రామ ప్రజలను పాము ప్రమాదాల నుంచి కాపాడుతూ సేవలందిస్తున్న సుమన్ సేవలు ప్రశంసనీయం. ఈ సంఘటనను గమనించిన నూతనంగా ఎన్నికైన బ్రాహ్మణపల్లి సర్పంచ్ జాను నాయక్, స్నేక్ క్యాచర్ భద్రత దృష్ట్యా ఆయనకు షూ ను బహుమతిగా అందజేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ తీసుకున్న ఈ మానవీయ చర్యపై గ్రామ ప్రజలు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ప్రజల రక్షణ కోసం పనిచేసే సేవా కార్యకర్తలకు ఇలాంటి ప్రోత్సాహం అవసరమని వారు పేర్కొన్నారు.

# హామీ ఇచ్చాం అమలు చేస్తాం కొర్ర శీను



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారంలో ఏనుచెరువు తండా నుండి తీగలకుంట తండా వరకు 11వ వార్డు మెంబర్.. రోడ్డు మరమ్మతులు సొంత నిధులతో నిర్వహించడం జరిగింది. హామీలల్లో భాగంగా మాటఇచ్చిన ప్రకారంగా ప్రస్తుతం రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి గుంతలుగా ఉండిపోయిన రోడ్లను మట్టితో నింపడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఈ యొక్క విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏనుగు చెరువు తండా నుండి తీగలకుంట తండ వరకు రోడ్డు వచ్చేటట్లుగా నా వంతు సహకారం చేస్తానని 11వ వార్డు మెంబర్ కొర్ర శీను ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

# అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు - శ్రీరాములు అందెల



కాలనీ వాసులతో కలిసి మురుగు నీటి ప్రవాహాన్ని అడ్డుకున్న అడ్డంకులను తొలగిస్తాం – శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ లోని బడంగ్ పేట్ డివిజన్ లో ఎస్ఎన్డీపీ మరియు ట్రంక్ లైన్ అస్తవ్యస్తం నిర్మాణం కారణంగా డ్రైనేజీ ప్రవాహాన్ని ఆపివేయడంతో భీష్మ నగర్, సాయి నగర్, సాయి గోకుల్ నగర్, సాయి కృష్ణ ఎన్క్లేవ్, నవయుగ కాలనీ, గండారెడ్డి కాలనీతో పాటు బడంగ్పేట్ గ్రామ దోబిగాట్ ప్రాంతం మొత్తం మురుగు నీటితో నిండిపోయింది. ఈ మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల ముప్పు తీవ్రంగా పెరిగింది. రాత్రి వేళల్లో ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్య భయంతో వణికిపోతున్నారు. ఈ దుర్భర పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ "మురుగు నీటితో పాటు దోమల బెడద ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే, కాలనీ వాసులతో కలిసి మురుగు నీరు పోకుండా అడ్డుగా పెట్టిన అడ్డంకులను తొలగిస్తాం" అని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంపై కనీస శ్రద్ధ లేకుండా వ్యవహరిస్తున్న అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. తక్షణమే డ్రైనేజీ నీరు ప్రవాహంలోకి రావడం, ఫాగింగ్ నిర్వహించడం, యాంటీ లార్వా చర్యలు చేపట్టడం ద్వారా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూర్తి నిర్లక్ష్యం వహించారని శ్రీరాములు మండిపడ్డారు. ప్రజలు కట్టిన పన్నులతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ట్రంక్ లైన్ ఉపయోగానికి లేకుండా పోవడం ఘోర వైఫల్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం తప్పదు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లా రెడ్డి, బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్, మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సైదులు, రేసు నరసింహా రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, లోకం, కుంటి భాస్కర్, బంగారు సురేష్, దేశపాక జగన్, బంగారు రాహుల్, జి మల్లేష్, ప్రవీణ్ గౌడ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బస్తి బాట కార్యక్రమం పాల్గొన్న శ్రీకాంత్ గౌడ్




ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే, హైదరాబాద్ నాచారం ప్రాంతంలోని బాబానగర్లో నాచారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీ బంధారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బస్తీ బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక వీధుల్లో పర్యటిస్తూ, ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగాప్రజలు డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వాటిపై తక్షణమే స్పందించిన శ్రీ బంధారం శ్రీకాంత్ గౌడ్ సంబంధిత శాఖల అధికారులతో చర్చించి, దశలవారీగా సమస్యలకు పరిష్కారం చూపేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ బస్తీ బాట కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మొహమ్మద్ ఫసుద్దీన్, సంతోష్ రెడ్డి, నందులాల్, మొహమ్మద్ షాహిద్, సిహెచ్ నరేష్, సయ్యద్, కే శంకర్ గౌడ్, పూర్ణిమ, కళావతి, భారతమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మధిర 10 టీవీ స్టాప్ రిపోర్టర్ గా దుబాసి రాజేష్



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర నియోజకవర్గం 10టీవీ స్టాప్ రిపోర్టర్ గా సీనియర్ జర్నలిస్ట్ దుబాసి రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. రాజేష్ మధిర నియోజకవర్గం లో అనేక సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అవి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నేతలతో నిరంతరం సంబంధాలను కొనసాగిస్తూ కలుపుగోలుగా ఉంటూ వివాద రహితుడిగా ఉన్న రాజేష్ 10 టీవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.



# కట్ట మైసమ్మ తల్లికి రేకుల షెడ్డు నిర్మాణం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 10:మెదక్ జిల్లా.శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామంలోని పబ్బన కట్టకు కట్ట మైసమ్మ విగ్రహం పెట్టి మూడు సంవత్సరాలు అవుతున్నది. అమ్మవారికి రేకుల షెడ్డు శనివారం రోజున నిర్మాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత నరసింహయాదవ్, వార్డు సభ్యులు ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, మస్కూరి కుమార్ ముదిరాజ్,బోల మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు,పెంజర్ల ఆంజనేయులు యాదవ్,బోళ్ల గురుస్వామి ముదిరాజ్,పానగారి నగేష్ ముదిరాజ్,కొత్త ఓంకార్ గుప్త,పెంజర్ల ముత్యాలు యాదవ్,ఒగ్గు స్వామి యాదవ్,గడ్డం శ్రీశైలం,చిట్టబోయిన దాకాయ్య యాదవ్,కుల కుమార్,కుల సత్యనారాయణ,ఎండీ ఖాదర్ పాషా,బజారి కిష్టారరెడ్డి,ఏలుక ప్రభాకర్ రెడ్డి, నక్కలపల్లి మల్లేష్,నక్కలపల్లి వెంకటేష్,మరియు గ్రామ ప్రజలు కలిసి అమ్మవారికి షెడ్డును ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరిగింది.

# మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.





శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 10 : మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో,మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు సందర్భంగా శివంపేట మండల కేంద్రం నుండి భారీ కానువాయితో కొరివి పల్లి స్వగ్రామానికి బయలుదేరాన కాంగ్రెస్ పార్టీ నాయకులు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, మైనంపల్లి హనుమంతరావు గారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మన్నె నర్సింలు,బొల్లా బిక్షపతి, రాజిరెడ్డి, గేమ్సింగ్, కొడకంచి శివప్రసాద్ గౌడ్, కందికొండ అశోక్, వెంకటేష్ గౌడ్, రత్నాపూర్ మహేష్ తదితరులు బయలుదేరడం జరిగింది.




# సంస్కృతి సంప్రదాయాలతో క్రీసెంట్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు.



ప్రజా గొంతుక (జనవరి 10) కాల్వ కాల్వ శ్రీరాంపూర్ : సంస్కృతి సంప్రదాయాలతో క్రిసెంట్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలోని క్రీసెంట్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను సందర్భంగా,మహిళా లకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పండగ ప్రతిభంభించేలా హరిదాసు, గోదాదేవి, వేషధారణలతో,గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలకు అనుభవంగా వేషధరణలో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. మహిళలు పండుగ సంబంధించిన నమూనాలతో ముగ్గులను వేశారు. ముగ్గుల పోటీల విజేతలకు మొదటి బహుమతి సౌందర్య కు 2000, ద్వితీయ బహుమతి శిరీష 1500 లు, తృతీయ బహుమతి భాగ్యలక్ష్మి కి నగదు రూపాయలను అందజేశారు. విద్యార్థిని విభాగంలో,అరుగురికి విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పలపల్లి సర్పంచ్ జిన్న రామచంద్ర రెడ్డి, పాఠశాల అధినేత సయ్యద్ వహతుల్ల హయాజ్, సి ఈ ఓ తహబిలల్, ఎండీ జామిర్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతులు కష్టపడి పండించిన పంట ఇంటికి రావడం వలన,సంతోషంతో ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఉపసర్పంచ్ గోలి సుధాకర్,ప్రిన్సిపల్ జాఫర్,వైస్ ప్రిన్సిపల్ షరీఫ్,ఫర్జానా,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తెలంగాణ



గేమ్ ఛేంజర్ గా తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ "టెక్నాలజీ" డిగ్రీలకే పరిమితం కావొద్దు... దేశ సేవ, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలి బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్ లో – మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- తెలంగాణను గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. టెక్నాలజీ కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, దేశ సేవకు, ఆత్మనిర్భరతకు ఉపయోగపడాలని ఆయన అన్నారు. శనివారం బిట్స్ పిలానీహైదరాబాద్ క్యాంపస్లో నిర్వహించిన 'బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్2026'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆధార్, యూపీఐ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తోందని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన ఏఐ ఆధారిత 'తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్' పరిశోధనలకు గొప్ప ప్రోత్సాహం ఇస్తోందన్నారు. త్వరలో ప్రారంభించబోయే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్', 'ఏఐ యూనివర్సిటీ'లు గేమ్ ఛేంజర్లుగా మారతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏఐ యుగంలో 'ఇంటెలిజెన్స్' కంటే 'కో–ఆర్డినేషన్' అత్యంత విలువైనదిగా మారిందని, డేటా ప్రైవసీ, ఎథిక్స్కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో కేవలం కోడింగ్ నైపుణ్యాలకన్నా, సమస్యలను విశ్లేషించి పరిష్కరించే క్రియేటివ్ థింకర్స్కే ఉద్యోగ మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉంటుందన్నారు. ఏఐ ప్రయోజనాలు నగరాలకు మాత్రమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు కూడా అందాలని ఆయన ఆకాంక్షించారు. 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం కావాలని బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులను ఆయన ఆహ్వానించారు. కార్యక్రమంలో బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ ఛైర్పర్సన్ ప్రేమ్ జైన్, మ్యాప్ మై ఇండియా ఫౌండర్ రాకేష్ వర్మ, బీజీఎం 2026 ఛైర్పర్సన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం11 జనవరి2026

# క్యాన్సర్ మహమ్మారిని జయించాలి: కేఎల్ఆర్

4ఏళ్ల చిన్నారి మృతికి తీవ్ర మనస్తాపం వి6 తీన్మార్ నవీన్ కు ఫోన్ కాల్- మనోధైర్యం భవిష్యత్ భూతం క్యాన్సరే: లక్ష్మారెడ్డి సూచన (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రానికి చెందిన లేమూరు వి6 తీన్మార్ నవీన్ కు ఫోన్ కాల్ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ.. ప్రపంచాన్ని పట్టిపిడించే భయంకర భవిష్యత్ మహమ్మరి క్యాన్సర్ అని ఆందోళన వ్యక్తం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. కందుకూరు మండలం లేమూరు గ్రామానికి చెందిన వి6 సీనియర్ జర్నలిస్ట్, తీన్మార్ యాంకర్ బండ నవీన్ కుర్మను ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ తో 4ఏళ్ల చిన్నారి బండ సహస్ర మృతి చెందటంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రూపంలో... ప్లాస్టిక్ భూతంతో మానవాళిని హరిస్తుందో తెలియని పరిస్థితి అని కిచ్చెన్న మనోవేదన చెందారు.జర్నలిస్ట్ నవీన్ ను ధైర్యంగా ఉండాలని లక్ష్మారెడ్డి సూచించారు. ఎంతో భవిష్యత్ ఉన్న చిన్నారి అకాల మరణం కుటుంబానికి తీరని లోటని కెఎల్ఆర్ అన్నారు.పార్టీ కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల హాజరుకాలేకపోయాయని... త్వరలో వ్యక్తిగతంగా వచ్చి కలుస్తానని మనోధైర్యం ఇచ్చారు కిచ్చెన్న. కుటుంబానికి అండగా ఉండాలని కాంగ్రెస్ క్యాడర్, వ్యక్తిగత సిబ్బందికి లక్ష్మారెడ్డి సూచించారు.



# జనవరి 9 నుండి 18 వరకు జీపుజాతాలని జయప్రదం చెయ్యండి.

సిఐటియు, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు. ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: శనివారం ఈరోజు కరపత్రాల ఆవిష్కరణ మర్రిగూడ మండలం కేబీ పెల్లి గ్రామ పంచాయితీ వద్ద సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రంఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ, లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సంస్కరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కార్మికులకి రైతులకి ప్రజలకి పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చింది అని అన్నారు. చివరకు ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడి దారి లకు కట్టబెడుతుంది అని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను అమలు విద్యుత్ సంస్కరణ చట్టం విత్తన బిల్లు విబి రామ్ జీ చట్టం భీమా రంగంలోని 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చిందని వారు ఆందోళన చెందారు. అణు రంగంలోకి ప్రవేటు కంపెనీలకు అనుమతిస్తూ అనుచట్టం చేయడం దుర్మార్గమని వారన్నారు. వీటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ప్రజలు ప్రజాస్వామ్య వాదులు భాగస్వాములై దశలవారీగా జరిగే ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున కార్మికులు రైతు కూలీలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు(సిఐటియు) అనుబంధ సంఘం మైలారం నరసింహా, పోతరాజు కృష్ణయ్య, కెలాలూ నాయక్ర, సిరిసాల పోచమ్మ ,సిరిసాల లక్ష్మయ్య ,కందుకూరి సుగుణమ్మ, బూడిది రాములు,మైలారం యాదమ్మ, సిర్సాల రాములమ్మ, గడ్డం పద్మ ,బిచ్చల యాదమ్మ ,మైలారం లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన శ్రీరాములు అందెల

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డబిల్ గుడా గ్రామంలో గ్రామ సర్పంచ్ బుగ్గాని యాదమ్మయాదయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డబిల్ గుడా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచవచ్చని అన్నారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి , మండల బిజెపి అధ్యక్షులు యాదిష్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, కిసాన్ మోర్చా నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.



# దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వేల్పుల కటయ్య గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన

నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 10 జనవరి 2026. మండల సీనియర్ నాయకులు వేల్పుల బిక్షపతి గారి తండ్రి గారు వేల్పుల కట్టయ్య గారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన లినర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు , మండల ఎన్నికల కన్వీనర్ , మండల నాయకులు , క్లస్టర్ బాధ్యులు , సర్పంచ్ లు , మాజీ సర్పంచ్లు , మాజీ ఎంపిటిసిలు , వార్డ్ మెంబర్లు , గ్రామ పార్టీ అధ్యక్షులు , గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.







# మైనంపల్లి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువనేత కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 10 ( ప్రజా గొంతుక )మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో కలిసి మైనంపల్లి హనుమంతరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్,సాల్మన్ రాజ్, శ్రీశైలం యాదవ్, మహేందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలోని సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పేకాట,కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం తన కార్యాలయం నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నిరంతర వాహన తనిఖీలు,సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించబడిన కొన్ని ప్రదేశాలలో గస్తీని ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్,ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దుగా గల జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.పట్టుబడిన నిందితులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులందరికి ఆదేశాలివ్వడం జరిగిందన్నారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

# భరత్ స్కూల్ నందు అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు:

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక భరత్ స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ శ్రీమతి విద్యాలత వెంకటరెడ్డి ముందుగా పాల పొంగలి తో ప్రారంభించారు. తరువాత విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు.అనంతరం భోగి మంటలు వాటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు వివిధ రకాల పతంగులతో పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలను ముందుగానే తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గోదాదేవి వేషధారణలో హరిత్ర మరియు హరిదాసు వేషధారణలో టెన్నిస్వర్ కృష్ణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అంతేకాకుండా పేరెంట్స్ టీచర్ మీటింగ్ లో తల్లితండ్రులు వాళ్ల పిల్లలు యొక్క విద్యాభివృద్ధి గురించి తెలుసుకోవడం మరియు వారి నుంచి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ కోటేశ్వరరావు ఉమా ఇన్చార్జెస్ రవీందర్ రెడ్డి స్రవంతి ఆర్ట్ టీచర్ పూజిత పి ఈ టి నీలిమ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.







# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి - గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జిసురేష్

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 జనవరి 2026. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ అన్నారు.చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలోని , కట్టయ్యపల్లి లో , శనివారం ( 10 జనవరి 2026 ) రోజున , సీసీ రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలను పేరుకు పోయిన చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బంది చేత తొలగించి నీరు నిల్వ ఉండకుండా సీసీ రోడ్డుకు ఇరువైపులా కాలువ తీయించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత , గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి 3 రోజులకు ఒక సారి జిపి ట్రాక్టర్ ని తీసుకొచ్చి చెత్తను సేకరిస్తారని , సిబ్బందికి సహకరించాలని , త్వరలోనే కట్టాయపల్లి లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దొంతి ఆశీస్సులతో ప్రారంభిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను , సీనియర్ నాయకుడు గంట వీరన్న , వార్డు సభ్యులు కోరె మల్లయ్య ,కోరె ప్రమీల, సిబ్బంది మేడి ఎల్లగౌడ్ , బోనగిరి కొమ్మాలు , గుగులోత్ బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఉప్పరపల్లి యామాద్రి కుంట చెరువుకు పొంచి ఉన్న ముప్పు.







వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 జనవరి 2026.కట్టకు పడ్డ బుంగ , నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు.గ్రామస్తుల గుండెల్లో గుబులు. ఏ క్షణమైనా కట్టకు ప్రమాదం , వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం , ఉప్పరపల్లి గ్రామ యమాద్రి కుంట చెరువు కట్ట ఇప్పుడు ఒక 'టైమ్ బాంబు'లా మారింది! లిఫ్ట్ పక్కనే ఉన్న ఈత చెట్టు వద్ద పడ్డ భారీ బుంగ కట్ట పునాదులను కదిలిస్తోంది. బుంగ గుండా నీరు ఉధృతంగా ప్రవహిస్తూ మట్టిని కరిగించేస్తుంటే, మరోవైపు కెనాల్ నీరు వచ్చి చేరుతుండటంతో చెరువు నిండు కుండలా మారుతోంది. నీటి మట్టం పెరిగితే ప్రవాహ వేగానికి కట్ట తెగిపోవడం ఖాయమని, అదే జరిగితే భారీ నష్టం జరుగుతుందని పలువురు గ్రామస్తులు రైతులు పేర్కొంటున్నారు.ఈ ప్రమాదం గురించి స్థానిక సర్పంచ్‌కు, ఇరిగేషన్ ఏఈ కి , మొరపెట్టుకున్నా , వారిలో కనీస స్పందన లేకపోవడం గమనార్హం . "కట్ట తెగి పరిసర ప్రాంతాలు మునిగిపోయాక వస్తారా?" అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వల్ల అన్నదాతల కష్టం, వారి భవిష్యత్తు అంధకారమయ్యేలా కనిపిస్తోంది.తక్షణం మేల్కొకపోతే విధ్వంసమే!ప్రమాదం ముంచుకొస్తున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టకపోతే భారీ నష్టం తప్పదని ఉప్పరపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజాసేవలో అంకిత భావాన్ని చూపాలి

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్విడ్ గ్రామ పరిధిలోని దీప్ల నాయక్ తండ గ్రామ సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా అంజలి భరత్ నాయక్ ను పాత్రికేయ మిత్రులు ఘంటసాల పెంటయ్య ప్రజా గొంతుక దినపత్రిక వారు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు పరిపాలనలో అంకిత భావాన్ని,నిబద్ధతను పాటిస్తూ ప్రజాభిమానాన్ని పొందాలని పేర్కొన్నారు.గ్రామ ప్రథమ పౌరురాలిగా ఎన్నికైన అంజలి భరత్ నాయక్ ను వారి నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి భరత్ నాయక్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు గ్రామంలో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరి ఔన్నత్యం కోసం తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఏడుపాయల్లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు





ప్రజాగొంతుక (పాపన్నపేట జనవరి 10) రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత సన్నిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేరుమీద వనదుర్గా మాతకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేసి హన్మంతరావు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, మరెన్నో ఉన్నతమైన పదవులు వచ్చేలా దీవించాలని అమ్మవారిని మొక్కుకొని ప్రార్థించారు. అనంతరం ఆలయ రాజగోపురం ప్రాంగణంలో భారీ కేక్ కట్ చేసి హన్మంతరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు గ్రామ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వెలికితీయటంలో జర్నలిస్టుల పాత్ర కీలకం.చర్ల సి.ఐ




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా సమస్యలను వెలికి తీస్తూ, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని చర్ల సిఐ ఏ రాజువర్మ సూచించారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో మన తెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర (2026) క్యాలెండర్ ను ఎస్సైలు ఆర్ నర్సిరెడ్డి,పి.కేశవ్ లతో కలిసి సీఐ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ రాజువర్మ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోసం కృషిచేస్తూ,ప్రజా సమస్యల పరిష్కారాలలో ప్రభుత్వాలను జవాబుదారీగా చేయడం, అవినీతిని బయట పెట్టడం ద్వారా సమాజానికి మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు.ప్రజలకు ముఖ్యమైన వార్తలు సంక్లిష్ట సమస్యలను అర్థమయ్యేలా వివరించి సరైన నిర్ణయాలు తీసుకునేలా సమాచారం అందించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు.అలాగే ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడం, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయడం ద్వారా సమాజంలో జర్నలిస్టులు ప్రత్యేక గుర్తింపుపొందుతారనిగుర్తుచేశారు.ప్రభుత్వ పనితీరును పరిశీలిస్తూ, అవినీతి అక్రమాలను బయటపెట్టి అధికారం దుర్వినియోగం కాకుండా కాపాడడంలో జర్నలిస్టులు ఎనలేని కృషి చేస్తారని తెలిపారు.జర్నలిస్టులు కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వర్తించడంలోకీలకంగావ్యవహరించడం జరిగిందని అన్నారు.ఇంతటి ప్రాముఖ్యత కలిగిన జర్నలిజంలో జర్నలిస్టులుగా బాధ్యతలు చేపట్టిన వ్యక్తులు చక్కటి రచనా నైపుణ్యం కలిగి,పరిశోధన చేయగల సామర్థ్యం,వాస్తవ నిర్ధారణతో సమాజానికి సరైన దిశా నిర్దేశం చేయగల సామర్థ్యం కలిగి ఉండాలని, వీటితో పాటు జర్నలిస్టులు రాచే వార్తలు నిజరూపంలో ఉండాలని, అప్పుడే ప్రజలకు ఉపయోగపడటంతో పాటు ప్రజలు జర్నలిస్టులను గుర్తించడం జరుగుతుందని,తద్వారా సమాజంలో మంచి గౌరవ లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు,చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, మన తెలంగాణ రిపోర్టర్ తోటమల్ల రమణమూర్తి,సీనియర్ జర్నలిస్టులు ఏడెల్లి గణపతి, మండలోజువేణుగోపాలచారి,పటాన్ మహబూబ్ఖాన్,కొంగూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# తుల్జా భవాని వెల్డింగ్ షాపు క్యాలెండర్ ఆవిష్కరణ

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ వ: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని భారత్ పెట్రోలియం పంపు దగ్గర తుల్జా భవాని వెల్డింగ్ షాపు నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణను డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపాల్ నాయక్, గోపాల్ నాయక్, చౌడపుర్ విఠల్ పవార్,నందం మాజీ ఎంపీటీసీ,సర్పంచ్ సీతారాం,రవి, కార్యకర్తలు,భరత్,సక్కు,చందర్ పాల్గొన్నారు.




# ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 10)సూర్యాపేట: మన సంస్కృతి సాంప్రదాయాలకు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐరీష్ స్కూల్ ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో విద్యానగర్ నందు స్కూల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులకు ముగ్గుల పోటీలు, భోగి మంటలు కార్యక్రమాలను నిర్వహించారు.సంప్రదాయ వస్త్రధారణతో చిన్నారులు ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిచేలా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. మన పండుగలు, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్ నంద్యాల సృజనా రెడ్డి, ఉపాధ్యాయునిలు జ్యోతి, భవానీ, ఉదయశ్రీ, రాధిక, అస్మా, వర్షిణి, మౌనిక, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ ఉపాధిహామి పథకాన్ని రద్దు చేస్తే సహించేది లేదు




డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ప్రజా గొంతుక న్యూస్, (జనవరి10) సూర్యాపేట: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నీరుగార్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తే సహించేది లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్వాతంత్ర పోరాటంలో అహింసా మార్గంలో పోరాటం చేసి సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ పాలనపై పోరాటం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి విజి రాంజీ అనే కొత్త పేరు పెట్టడమే కాకుండా పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దెబ్బతీసే విధంగా చేస్తూ బిజెపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. యూపీఏ ప్రభుత్వంలో సోనియాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వలసలు పోకుండా, వారు నివసించే గ్రామంలోనే పని కల్పించే విధంగా పార్లమెంట్లో చట్టం చేసి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసే విధంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొని వచ్చిందని ఆయన అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రం 60% రాష్ట్రం 40% నిధులు భరించాలనే మార్పులు చేయడం వల్ల ఈ పథకాన్ని రాష్ట్రాలకు భారంగా మారి రద్దు చేసే అవకాశం ఉందని అన్నారు. కార్పొరేటు సంస్థలకు మేలు చేసే విధంగా గ్రామీణ కూలీలు పట్టణాలకు వలస పోయే విధంగా కేంద్రం పథకంలో మార్పులు చేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పిసిసి ఆదేశాల మేరకు జనవరి 20 నుంచి మోడి ప్రభుత్వం యొక్క కుట్రలకు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లాలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే పట్టణంలోని ఆశావహులైన అభ్యర్థులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాన్ని తిరిగి తీసుకొని వచ్చేవరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్రనాయకులు చింతమల్ల రమేష్, నాగుల వాసు, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, రావుల రాంబాబు, అక్కినపల్లి జానయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే విశాల భారతి హై నందు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.విశాల భారతి విశాలమైన ఆవరణంలో గ్రామీణ వాతావరణం,సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా, సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు భోగి పళ్ళు పోయడం,హరిదాసు సంకీర్తనలు,భోగి మంటలు చుట్టూ విద్యార్థులు చేరి ఆడడం వంటి కోలాహలం వాతావరణం లో సంబరాలు అంబరాన్ని అంటాయి.ఈ కార్యక్రమంలో విశాల భారతీయ హై స్కూల్ కరస్పాండెంట్ వీసం చైతన్య కాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ

డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల కేంద్రంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు పత్రిక సమావేశం నిర్వహిస్తూ ఈ విదంగా అన్నారు.2 కోట్ల30 లక్షలతో మండలంలోని ప్రతి గ్రామానికి మహిళా సమైక్య భవనాలు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి మండలానికి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గొప్ప నిదర్శనం అని కొనియాడారు.అదేవిధంగా గత 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కెసిఆర్ చేయలేని పనిని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేవంత్ సారత్యంలో 2 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ పట్టణంలో చేసి సూచించిన సత్తా స్థానిక ఎమ్మెల్యేదే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,జిల్లా ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం11
జనవరి2026

# శ్రీగాయత్రి కాలేజీలో సంక్రాంతి రంగోలి పోటీలు



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ లోని శ్రీ గాయత్రీ కళాశాల ఆధ్వర్యంలో వివిఆర్ ఫంక్షన్ హాల్ లక్కారం లో సంక్రాంతి రంగోలి పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి నిదర్శనం. ముగ్గులు మన జీవితాల్లో శుభాన్ని, సిరులను,ఆనందాన్ని తెస్తాయి.ఈ పోటీలో విద్యార్థినులు ప్రతి ఒక్కరూ తమ సృజనాత్మకతను, కళానైపుణ్యాన్ని, సాంప్రదాయాన్ని పండుగ స్ఫూర్తిని ప్రదర్శించారు., తాము వేసే ముగ్గులలో గెలిచినా, ఓడినా మనం ఏం నేర్చుకున్నాం అన్నదే ముఖ్యం. అలాగే చౌటుప్పల్ లో కళాశాల స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అయినవని మన కళాశాల లో చదివిన ఎందరో విద్యార్థిని విద్యార్థులు డాక్టర్స్ గాను, ఇంజనీర్లు గాను,అకౌంటెంట్లుగాను మరియు వివిధ రంగాలలో సేవలు అందిస్తున్నారు. శ్రీ గాయత్రి కాలేజీ అంటే ఉత్తమ విద్య మరియు క్రమశిక్షణకు మారుపేరుగా శ్రీ గాయత్రి కాలేజీ నిలిచిందని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవభావం తో కాలేజీని నడుపుతున్నామని తెలిపారు రాబోయే వార్షిక పరీక్షలు మరియు జాతీయ స్థాయి పరీక్షలు ఐన నీట్ , జె ఈ ఈ లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి అని తెలిపారు" శ్రీ గాయత్రి కళాశాల చైర్మన్ శ్రీ బండారు మయూర్ రెడ్డి గారు మాట్లాడుతూ దేశ భవిష్యత్ మొత్తం విద్యార్థులు మరియు యువత చేతులలో ఉ ఉన్నదని విద్య వల్ల విద్యార్థుల జీవితాన్ని మార్చుకోవచ్చు. చదువులో రాణిస్తే గౌరవం మరియు డబ్బు వాటంతట అవే వస్తాయని తెలిపారు. సమయం బంగారం లాంటిదని ఒక్క నిమిషం కూడ వృధా చేయవద్దని, చెడు వ్యసనాలకు బానిసలూ మరియు జీవితాలను అంతం చేసుకోవద్దు అని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కష్టపడి ఇష్టపడి చదవడం ఒకటే మార్గమని, సమాజానికి ఉత్తమమైన సేవలందిస్తూ మీకు, మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు విద్యార్థులు వేసిన ముగ్గులు సమాజం పైన వారికీ ఉన్న అవగాహనను తెలియజేసింది అన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేసారు.విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు భోగి మంటలు వేసి ఆటపాటలతో ,నృత్యాలతో కన్నుల విందు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దయాకర్ ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు మరియు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ అధ్యాపకులు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి పైన డాక్టర్ సంతోష్ చేసిన ఆరోపణలకు ఆర్ఎంపీలకు సంబంధం లేదు.

## "ఆర్ఎంపీల సంఘం ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండల అధ్యక్షులు చిగుళ్ల రమేష్"



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి10::మద్దూరు(దూల్మిట్ట) సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పై చేర్యాల అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ చేసిన ఆరోపణలకు మద్దూరు దూల్మిట్ట ఉమ్మడి ఆర్ఎంపీ డాక్టర్లకు ఎలాంటి సంబంధం లేదని ఆర్ఎంపి ల సంఘం ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండల అధ్యక్షుడు చిగుళ్ల రమేష్ ఖండించారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలో ఆర్ఎంపి డాక్టర్ల సంఘం సమావేశం మద్దూరు, దూల్మిట్ట మండలాలలోని అన్ని గ్రామాల ఆర్ఎంపీలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మద్దూరు దూల్మిట్ట ఉమ్మడి మండలాల సంఘం మండల అధ్యక్షులు చిగుళ్ల రమేష్ మాట్లాడుతూ, కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామ ఆర్ఎంపీ డాక్టర్ నర్సింహులు ను చేర్యాల అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ ఇబ్బంది పెడుతున్నాడని సిపిఎం నాయకులు ఆరోపించారని అలాగే సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి తనని చందా అడిగాడని ఇవ్వనందుకు తనపై కక్ష కట్టి బద్నాం చేస్తున్నాడని గురువారం రోజున చేర్యాల లో ఉన్న అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ కొంతమంది ఆర్ఎంపీలమైన మాతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశాడు. మీడియా సమావేశం అని మాకు తెలుపకుండా ఆర్ఎంపీల సమావేశం ఉన్నది అందరూ రావాలని సమాచారం ఇవ్వడంతో అక్షర హాస్పిటల్ కి వెళ్ళాము తీరా కూర్చున్న తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి పై డాక్టర్ సంతోష్ కుమార్ చేసిన ఆరోపణలకు ఆర్ఎంపీల కు ఎలాంటి సంబంధం లేదని మాకు రాజకీయ లతో సంబంధం లేదు ఆర్ఎంపీలను లాగొద్దని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఎంపీల సంఘం గౌరవ అధ్యక్షులు మంద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాడెం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు చెన్న భాస్కర్, కోశాధికారి తౌట వేణు, రాములు, రాజు,చిలక రాంబాబు, ఉప్పలయ్య, ఐలయ్య, మరియు అన్ని గ్రామాల ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

ఏసీపి సతీష్ బాబు





ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(జనవరి10) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థులకు పరకాల ఏసిపి సతీష్ బాబు హెల్మెట్ ధరించడం ట్రాఫిక్ నియమాలు పాటించడం వంటి వాటి యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంపై వివరించారు వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలోని బిజెపి గురుకుల పాఠశాలలో రోడ్డు భద్రతపై శాయంపేట పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపి సతీష్ బాబు హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రత, డ్రగ్స్ మరియు మద్యం సేవించడం మారకద్రవ్యాల గురించి వివరించారు ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం మద్యం చేయించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించుకోకపోవడం మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని ఇలాంటి వాటికి నిర్లక్ష్యంగా ఉండకుండా మీరు పాటిస్తూ ఈ విషయాలను మీ తల్లిదండ్రులకు కూడా మీరు వివరించాలని విద్యార్థులుకు సూచిస్తూ విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సీఐ రంజిత్ రావు ,ఎస్సై పరమేశ్వర్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం మహేశ్వరం ఏఈ చక్రపాణి



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలో.. మహేశ్వరం ఏఈ చక్రపాణి మాట్లాడుతూ... 220 కె.వి ఫ్యాబ్ సిటీలో మరమ్మతుల దృష్ట్యా మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు మంఖల్ ఇండస్ట్రియల్ ఏరియా, ఫ్యాబ్ సిటీ ఇండస్ట్రియల్ ఏరియా, ప్లాస్టిక్ పార్క్, చిర్పల్, రెన్యు సిస్, వెస్ట్ కోస్ట్, ప్రీమియం, అమెజాన్, సుజెన్ మెడికేర్ ఇండస్ట్రియల్ ఏరియాలలో ప్రజయ్, ఇమామ్ గూడ, మంఖాల్ మరియు హర్ష గూడ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున వినియోగదారులు సహకరించగలరు మహేశ్వరం ఏఈ చక్రపాణి తెలియజేయడం జరిగింది

# తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మల్లారం గ్రామపంచాయతీ కార్మికులకు అన్న ప్రసాదం వితరణ.







ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ గారి జన్మదినోత్సవం సందర్భంగా వారం రోజులు అన్నదాన కార్యక్రమం చేయుటలో భాగంగా ఈరోజు మల్లారం గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, మరియు డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ తల్లాడ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డిరెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ గారి జన్మదినోత్సవ సందర్భంగా మల్లారంగ్రామపంచాయతీ కార్మికులకుమధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని స్పాన్సర్ చేసిన డిసి బెల్లంకొండ ఆంజనేయులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, అయినాల రామలింగేశ్వరరావు, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, తోట మురళి, తోట శ్రీనివాసరావు, జి బాలకృష్ణ, మల్లారం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్, మాజీ సర్పంచ్ మేడి సీతారాములు, మల్లారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ గ్రామ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.





# ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుక

ప్రజాగొంతుక(పాపన్నపేట, జనవరి 10) పాపన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకను హస్తం శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు.కేకు కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. వనదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎండి న జముద్దీన్, మాజీ ఉపసర్పంచ్ ఖలీమ్ మియా,నాయకులు దోసని సంగమేశ్వర్,కిష్టయ్య, ఎండి నిజాం,ఇబ్రహీం, ప్రసాద్ గౌడ్,నాయి కోటి శ్రీను, అఫ్జల్, ఫరూక్, ముస్తాక్, మూసేటి కిష్టయ్య, కుర్తివాడ సత్య గౌడ్, హరీష్,శ్రీశైలం, ఎర్రోళ్ల రాజు, వలందేసి శ్రీనివాస్, బుర్ర యాదయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన కొలను శ్రీనివాస్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ ) చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి,వరకాంతం రవీందర్ రెడ్డి,ముత్యాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొని ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# తడికమళ్ళ సంజీవరావు భౌతికకాయానికి నివాళులు అర్పించిన రెడ్డెం వీర మోహన్ రెడ్డి, పెరిక నాగేశ్వరావు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం నారాయణపురం గ్రామం లో తడికమళ్ళ సంజీవరావు ఈరోజు తెల్లవారుజామున గుండెపోటుతో స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి గారు, తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు (చిన్నబ్బాయి) గారు సంజీవరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, వార్డు మెంబర్లు మరియు బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల టౌన్ ఉపాధ్యక్షులు సంఘసాని శ్రీను మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ కు వినతిపత్రం



ప్రజా గొంతుక న్యూస్;( చౌటుప్పల్) భువనగిరి జిల్లాలో మున్సిపల్, జడ్పీటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ను కోరడం జరిగిందని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు రాచకొండ కమిషనరేట్ నుండి యాదాద్రి జిల్లాకు ఎస్పీ హోదా వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ గారికి సన్మానించడం జరిగింది. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య , బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం మాట్లాడుతూభువనగిరి జిల్లాలో మున్సిపల్, జడ్పీటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి.ఈ ఎలక్షన్లు శాంతియుతంగా,న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం.కాబట్టి, మున్సిపల్ కేంద్రంలో గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది.1) పోలీస్ పికెట్ల ఏర్పాటు: భువనగిరి జిల్లా పరిధిలోని మున్సిపల్, జడ్పీటిసి, ఎంపిటిసి ఎలక్షన్ సంబంధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి. ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలి.2) ప్రజల భయాందోళన నివారణకై: గ్రామాలలో ప్రజలు భయం లేకుండా, సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా ప్యాట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసుకోవాలి.3) కుల, రాజకీయ ఆధిపత్య నియంత్రణ: గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి.4) స్వేచ్ఛా ఓటు హక్కు: ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలి.ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలి నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి 5) మందు, డబ్బు పంపిణీ నివారణ: ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి 6) ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండ అడ్డుకోవాలి. జిల్లా ఎస్పీ ని కోరడం జరిగింది.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండబోయిన సురేష్,బీసీ యువజన సంఘం ఉమ్మడిజిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్, తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. "ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో గాగిళ్ళాపుర్ సర్పంచ్"

(ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ)జనవరి10::మద్దూరు(దూల్మిట్ట) దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు మద్దూరు మండలం గాగిళ్ళాపుర్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనకచంద్రం తెలియజేశారు. డ్రై డే ఫ్రైడే సంధర్బంగా గ్రామంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. అనంతరం ఒకటవ వార్డులో పర్యటించి గ్రామస్థుల ఇంటి ముందు నిలువ ఉన్న నీటిని, చుట్టూ పరిసరాలను పరిశీలించి వారికి అవగాహన కల్పించారు. ఈ సంధర్బంగా గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనకచంద్రం మాట్లాడుతు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత కుండలు, పనికిరాని వస్తువులను ఉంచుకోరాదని, నీరు నిల్వ ఉన్నచోట దోమల లార్వా వృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలుతాయన్నారు. దోమ పుట్టుక గురించి, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి దోమల నివారణ గురించి వారు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఏ.ఎన్.ఎం నిర్మల గ్రామ సర్పంచ్ అయిన ఇట్టబోయిన కనక చంద్రం మరియు ఉపసర్పంచ్ గొడుగు బాలరాజు కు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఏ.ఎన్.ఎం నిర్మల, గ్రామ పంచాయితీ కార్యదర్శి రజియా, అంగన్వాడీ టీచర్లు అరుణజ్యోతి, చంద్రకళ, ఉపసర్పంచ్ గొడుగు బాలరాజు, వార్డు సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, ఏలూరి యాదగిరి, ఏలూరి కర్నాకర్, ఏలూరి యాదయ్య, ఏలూరి అంజమ్మ, మరియు గణేష్ ఉన్నారు.

## మా నాయకుడి పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు



మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి10) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో మాకు సంబంధం లేని విషయాన్ని కావల్సుకొని మా నాయకుడు గండ్ర వెంకట రమణారెడ్డి పై లేనిపోని అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి హెచ్చరించారు ఈ సందర్భంగా మెతుకు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న అధికార పార్టీ నాయకుల్లారా. మీ గొడవలు మీరే పెట్టుకుంటున్నారు, మీ గోతులు మీరే తవ్వుకుంటున్నారు, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు సరైన సమయంలో మీకు తగిన గుణపాఠం చెబుతరు.ఏ పత్రిక వాళ్లు కూడా ఎక్కడ మీ పేరు గాని, మీ నాయకుడి పేరు గానీ రాయలేదు కానీ అది మా నాయకుడే అని మీరే చెప్పుకుంటూ..ఎంతో ప్రజాధరణ ఉన్న నాయకుడు రమణారెడ్డి పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు, ఇలాంటి దిగజార్చుడు పనులు చేయాల్సిన అవసరం మా నాయకుడికి లేదు.మా నాయకుడు గతంలో మన ఊరు మన రమణన్న అనే కార్యక్రమం నిర్వహించినప్పుడు దళిత కుటుంబాలలోనే నిద్ర చేసిన గొప్ప నాయకుడు రమణారెడ్డి అంతేకాకుండా ఒకసారి ప్రభుత్వ చీఫ్ విప్ రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన రమణారెడ్డి దళితున్నే అనేక సార్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చేసిన మహనీయుడు అలాంటి నాయకున్ని పట్టుకొని కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలి. మండలంలో మా నాయకుడు రమణారెడ్డి చేసిన అభివృద్ధే తప్ప మీరు తట్టెడు మట్టి పోసింది లేదు.మా నాయకుడు రమణారెడ్డి తెరచాటున ఉండి మీలాగా దొంగ మాటలు చెబుతూ కాలం ఎల్లదీయ్యరు, నికార్సుగా ప్రజల సంక్షేమం కోసం పరితపించే మహా నాయకుడు మా నాయకుడు నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే దృఢమైన సంకల్పంతో నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రతి పేదోడి కుటుంబంలో తానే పెద్ద కొడుకులా ఉండే గొప్ప మహనీయుడు మా నాయకుడు.మా నాయకున్ని పట్టుకొని విమర్శలు చేయడం తగదు. ఇంకొక్కసారి మా నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు, అధికారం ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకుంటారు అనుకుంటున్నారెమో కానీ మా నాయకుడిని అంటే ఊరుకునే ప్రసక్తే లేదు. మా నాయకుడు ఎంతో మంది దళిత సోదరులకు కులాంతర ప్రేమ వివాహాలు చేసి ఆర్థిక సహాయాన్ని అందించారు,మా నాయకుడి సహాయంతో పదవులు అనుభవించి అన్ని తీర్ల లబ్ది పొంది, ఇప్పుడు కాకమ్మ కబుర్లు చెబుతూ అధికార పార్టీలో మా నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు.ఇకనైనా సోయి తెచ్చుకొని రైతులు యూరియా దొరక అష్ట కష్టాలు పడుతుంటే పట్టించుకోకుండా మీరు మీరే గొడవలు పడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం వెళ్ళబుచ్చడం సరికాదు.ఇలానే చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు మీకు సరైన గుణపాఠం చెప్తారనీ అన్నారు ఈ కార్యక్రమంలో శాయంపేట ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్,మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, గ్రామశాఖ అధ్యక్షులు గాదె రాజేందర్ మాజీ సర్పంచ్ మారపల్లి నందం, మాజీ ఎంపీటీసీ గడిపె విజయ్ కొప్పుల గ్రామ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, రంగు మహేందర్, కొమ్ముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల వద్ద వాహనాల రద్దీని పరిశీలించిన నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్, డీఎస్పీ శివరాం రెడ్డి.

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:10 సంక్రాంతి సందర్భంగా ఆంధ్రావైపు వెళ్లే వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి చేపడుతున్న చర్యలపై ఆరా తీసి, సూచనలు సలహాలు ఇచ్చిన ఎస్పీ.డ్రోన్ ద్వారా జాతీయ రహదారి 65 పై ట్రాఫిక్ సరళిని స్వయంగా పరిశీలించి, ట్రాఫిక్ జామ్ కాకుండా ఎప్పటికప్పుడు ఎస్పీ సూచనలు.



## పరామర్శించి అండగా నిలిచిన మొగుదాల రమేష్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్)చౌటుప్పల్ మున్సిపాలిటీ 19వ వార్డుకు చెందిన మహమ్మద్ షర్ఫుద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో19వ వార్డుకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం మత పెద్దలు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండలో జరిగిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఉద్యమకారులు

వలిగొండ జనవరి 10 ప్రజా గొంతుక ప్రతినిధి నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఉద్యమకారుల ఫోరం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య, సుంకి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## రీల్స్ కోసం కాదు డీల్స్ కోసం ఇన్‌స్టాగ్రామ్ వాడారూ........

ఇన్‌స్టాగ్రామ్ పరిచయం తో ఒడిశా నుంచి గంజాయి విక్రయం...నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:10నల్గొండ రూరల్ పోలీసుల వలలో ఇద్దరు యువకులు...ఒడిశా నుంచి నల్గొండకు గంజాయి తరలింపు...ఐటీ టవర్ సత్య టీ హబ్ దగ్గర డీల్ ప్లాన్...డీల్ ప్లాన్ ను భగ్నం చేసిన రూరల్ పోలీస్...నిందితులు: ఏ-1)సయద్ మాజిద్,ఏ-2మొహమ్మద్ సోహైల్ అలీ పట్టుబడి..ఏ-3 శివారెడ్డిఏఏబ్లో ఎస్కోబార్ (పరారీ లో ఉన్నాడు)...1.15 లక్షలు విలువగల 4.6 కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం...ఇన్‌స్టాగ్రామ్‌లో "పాబ్లో ఎస్కోబార్" పేరుతో గంజాయి సరఫరాదారుడితో పరిచయం.!ఒడిశా నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన యువకులు...నల్గొండ యువకులకు చిన్న చిన్న ప్యాకెట్ల ద్వారా 500 రూపాయలకు అమ్మే ప్రయత్నం...నమ్మదగిన సమాచారంతో ఈగల్ ఫోర్స్, నల్గొండ రూరల్ పోలీసుల మెరుపు దాడి...డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో అరెస్ట్...మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం తప్పదని జిల్లా ఎస్పీ హెచ్చరిక...అమ్మినాడ వాడినాడ ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవు...మాదకద్రవ్యాల సమాచారం ఇస్తే గోప్యంగా ఉంచుతాం సమాచారం తెలిస్తే డయల్ 100 లేదా 8712670266 కు సమాచారం ఇవ్వాలి...నల్లగొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి.ఇట్టి కేసును నల్గొండ డి ఎస్ పి, కే. శివరాం రెడ్డి పర్యవేక్షణలో యస్. ఐ,నల్గొండ రూరల్ పోలీస్, సి. ఐ. నల్గొండ టు టౌన్,ఈగల్ ఫోర్స్ వారిని,మరియునల్గొండ రూరల్ పోలీస్సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం11 జనవరి2026

# నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాను



జనవరి 10స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంప్రజా గొంతుక డెస్క్ రిపోర్టర్ గుగులోతు రమేష్ నాయక్పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలి...విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం...జిల్లాలో మొట్ట మెదటి ఇంటిగ్రెటెడ్ స్కూల్ మంజూరు ఇచ్చినందుకు సీఎం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు...అత్యాధునిక హంగులతో కార్పొరేట్ స్థాయికి మించిన పాఠశాలను నిర్మాణం చేసుకోబోతున్నాం...విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాటు18నెలలలో పూర్తి చేసేలా నిర్మాణ పనులు చేపట్టాలి2027-28విద్యా సంవత్సరానికి నియోజకవర్గ ప్రజలకు బహుమతిగా అందిస్తా...నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే.యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 18నెలలలో పూర్తి చేయించి 2027-28విద్యా సంవత్సరానికి నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు.జఫర్ గడ్ మండలం కొనాయిచలం గ్రామ సమీపంలో నిర్మించబోతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, తెలంగాణ ఈడబ్ల్యుఐడీసి ఎండీ గణపతి రెడ్డి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా గార్లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు భూమి పూజ చేశారుఅనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూనియోజకవర్గంలో విద్యాభివృద్ధికి, విద్యార్థులకు తోడ్పడే ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా, గర్వంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు 200 కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో కార్పొరేట్ స్థాయిని మించే విధంగా మన విద్యా సంస్థలు బ్రహ్మాండంగా ఉండబోతున్నాయని, పిల్లలకు, ఉపాధ్యాయులకు కావలసిన అన్ని వసతులతో పాఠశాలను నిర్మాణం చేసుకోబోతున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ల్యాబ్ లతో పాటు అన్ని రకాల వసతులు ఉంటాయని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 18నెలలలో పూర్తి చేసే విధంగా నిర్మాణ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. 2027-28విద్యా సంవత్సరానికి నియోజకవర్గ ప్రజలకు బహుమతిగా అందించే విధంగా నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. ఈ భవనంలో నాలుగు గురుకులాలు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ పాఠశాలలు ఒకే చోట ఉండబోతున్నాయని తెలిపారు. నేను ఆడపిల్లల విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని కావున ఇక్కడ మనం ప్రారంభించుకునే ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆడపిల్లలకే కేటాయించాలని జిల్లా కలెక్టర్ గారిని ఎండీ గారిని కోరారు. నేను గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా రెండుసార్లు విద్యాశాఖ మంత్రిగా పనిచేశానని తెలిపారు. విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణలో ఎక్కువ గురుకుల పాఠశాలలను నేను మంత్రిగా ఉన్న సమయంలోనే మంజూరు చేయడం నాకు గర్వాంగా ఉందని అన్నారు. ఒకవైపు పేద పిల్లలందరికీ ప్రమాణాలు కలిగిన విద్యను అందించాలని ఆలోచన చేసి గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1650 నుంచి 1700 గురుకుల పాఠశాల రావడం అంటే ఇదొక ఒరికార్డు అని చెప్పారు. ఈ 1700 గురుకుల పాఠశాలలో దాదాపు పది లక్షల మంది పేద బిడ్డలు నాణ్యమైన విద్యను అందుకుంటున్నారని తెలిపారు. ఈ గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలే కార్పొరేట్ స్కూల్లలో చదువుతున్న పిల్లలతో పోటీపడి అనేక మంది పోటీ పరీక్షలలో వాళ్ళ సత్తా చాటి బ్రహ్మాండమైన ఉద్యోగాలను సంపాదించుకుంటున్నారని తెలిపారు. ఏ సమస్యనైనా ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలంటే విద్య అనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఈసారి జనగామ జిల్లా పదో తరగతి ఫలితాలలో మొదటి స్థానంలో రావాలని, ఆ దిశగా మేమందరం కూడా కలెక్టర్ గారికి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నియోజకవర్గ అభివృద్ధికి నిజాయితీగా పనిచేస్తున్నానని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ఎక్కడ కూడా అవినీతి, అక్రమాలకు తావు లేకుండా జాగ్రత్త పడుతూ ఆ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో దాదాపు 1400 కోట్ల రూపాయల నిధులు నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చానని అన్నారు. అన్ని పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న రెండు సంవత్సరాలలో అన్ని పనులను పూర్తి చేసి ప్రజల ముందుకు తీసుకువస్తానని హామీ ఇచ్చారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,...విద్యే సమాజాన్ని మార్చే శక్తి అని, ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భావనను ముందుకు తీసుకువచ్చారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న సంకల్పంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల ద్వారా ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్రీడా సౌకర్యాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు అందుబాటులోకి వస్తాయని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని తెలిపారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు రాష్ట్ర విద్యా రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తాయని, రాబోయే తరాలకు ఇది వెలుగుల బాటగా మారుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు కడియం శ్రీహరి గారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, దానికంటే ఎక్కువగానే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన కేవలం ఏడాదిన్నర కాలంలోనే 1400 కోట్ల నిధులను నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం విద్య, వైద్య రంగాలకు కేరాఫ్గా నిలుస్తోందని ఎంపీ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు తన కుటుంబ సభ్యుల్లాంటివారని భావిస్తూ పనిచేస్తున్నానని తెలిపారు. రెండు నియోజకవర్గాలకు కేటాయించాల్సిన తన ఎంపీ నిధులను కూడా ఎక్కువగా స్టేషన్ ఘనపూర్ అభివృద్ధికే వినియోగిస్తున్నానని స్పష్టంగా చెప్పారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని సర్పంచులు గ్రామాల సమస్యలతో తన వద్దకు వస్తున్నారని, అలాగే స్టేషన్ ఘనపూర్ ప్రజలకు కూడా ఇప్పుడైనా రావచ్చు అన్నారు.గత నాయకులు బకాసురుల్లా ప్రజా ధనాన్ని తిని పడుకున్నారే తప్ప, నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. వాళ్లు ఉన్నా లేకపోయినా ప్రజలకు ఉపయోగం లేదని ప్రజలే తేల్చేశారు అని అన్నారు. అబద్ధాలు, మాయమాటలతో మళ్లీ ప్రజల ముందుకు రావాలని చూసిన వారికి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా అదే తీర్పు చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని మరింత బలపరచాలని కోరారు. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ రైల్వే స్టేషన్లో పద్మావతి ఎక్స్ప్రెస్ నిలుపుదల కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు.జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా గారు మాట్లాడుతూ...యంగ్ ఇండియా ఇన్నిటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలవబోతుందని తెలిపారు. జనగామ జిల్లాలో మొట్ట మొదటగా ఇంటిగ్రెటెడ్ పాఠశాల మంజూరు కావడం ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారితోనే సాధ్యం అయిందని అన్నారు. పేద కుటుంబాలను చెందిన ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ పిల్లలు ఒకే చోట చదువుకునే అవకాశం ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలతో కలగనుందని వెల్లడించారు. అత్యాధునిక సదుపాయాలు, అన్ని రకాల వసతులతో యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాల ఉండబోతుందని తెలిపారు. పిల్లల చదువుతో పాటు ఈ పాఠశాల ఏర్పాటు తో ఈ ప్రాంతం గణనీయంగా అభివృద్ధి చెందనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆర్డీవో వెంకన్న, ఈడబ్ల్యుఐడీసి, విద్యా శాఖ అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చేర్యాల సిఐగా బాధ్యతలు స్వీకరించిన బానోత్ రమేష్.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణ నూతన సిఐ గా బానోత్ రమేష్ శనివారం రో జు బాధ్యతలను స్వీకరించారు. చేర్యాల సిఐగా పనిచేసిన ఎల్ శ్రీను బదిలీపై వెళ్లడంతో నూతన సీఐగా బానోత్ రమేష్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ బానోత్ రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజలకు రక్షణగా పోలీసు వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్తానని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు.




## గోదావరిఖని లో రేపు ట్రాఫిక్ మళ్లింపు.

ప్రజా గొంతుక న్యూస్/గోదావరిఖని గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీ( ఎగ్జిబిషన్ గ్రౌండ్) యందు ప్రభుత్వ కార్యక్రమం సందర్భంగా మంత్రులు రానుండగా ఆదివారం రోజున ట్రాఫిక్ మళ్లింపు చేసినట్లుగా గోదావరిఖని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.గోదావరిఖని“ బస్ స్టాండ్ కు వెళ్లేవారు గాంధీ చౌక్ నుండి న్యూ అశోక్ టాకీస్ మీదుగా,జియం ఆఫీస్ ముందు నుండి ఆర్ టి సి బస్ స్టేషన్ వెళ్ళాలి, ఆర్ టి సి బస్ స్టేషన్ నుండి గాంధీ చౌక్ వచ్చేవారు కూడా జిఎం ఆఫీస్ మీదుగానే వేళ్ళాలి ,మార్కండేయ కాలనీ నుండి గాంధీ చౌక్ వెళ్లే వారు కూడా మున్సిపల్ ఆఫీస్ మీదుగా, ఆర్టీసీ బస్ స్టాండ్ నుండి గాంధీ చౌక్ వేళ్ళాలని సూచించారు, లేదా అశోక్ నగర్ నుండి రీగల్ సెంటర్ మీదుగా గాంధీ చౌక్ వెళ్ళాలని అన్నారు.

## వేదవ్యాస హైస్కూల్ విద్యార్థులకు భోగి పండ్లు పోసిన మాజీ వైస్ ఎంపీపీజుకంటి శిరీష.

ప్రజా గొంతుక (జనవరి 10 )కాల్వ శ్రీరాంపూర్ :మండల కేంద్రంలోని వేద వ్యాస హైస్కూల్లో రంగోలి 2026 ముగ్గుల పోటీలు, ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి మాజీ వైస్ ఎంపీపీ జూగంటి శిరీష ముఖ్యఅతిథిగా విచ్చేసి సంస్కృతి సాంప్రదాయాల్ని పిల్లలకు తెలిసేలా చేస్తున్న వేద వ్యాసా హై స్కూల్ యాజమాన్యాన్ని,ఉపాధ్యాయ బృందాన్ని ఆమె అభినందించారు. ముగ్గులు వేయడం మన చేతికి, మన మేదస్సుకి మధ్య అనుసంధానం ఉంటుందని, మనం మానసిక ఆనందమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా సంతరిస్తుందనివారు తెలియజేశారు.రంగవల్లుల్లో చుక్కల ముగ్గుతో పాటు వివిధ సందేశాత్మక ముగ్గుల్ని కూడా వేసిన ప్రతి ఒక్కరిని వారు ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం వేదవ్యాస హైస్కూల్లోని అందరి చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి అల్లంల కవిత, ద్వితీయ బహుమతి పోచంపల్లి శ్యామల,తో కన్సోలేషన్ బహుమతులు మారుపాక సౌజన్య, ఆకుల రమ, గోలి రాజమణి,అల్లంల రమ, తనుగుల మానస,షేక్ బిబి ఫాతిమా, తాటి కంటి కోమలత వడ్నాల సత్యవతి, మారేడుగొండ వాణి, కూకట్ల శ్రీనిత,తన్నీరు రమ్య, మందల సృజన,జనగామ అనూష, మద్దుల రాణి,మిట్టపల్లి సబిత,సంఘం రాజశ్రీ, నాగుల సౌజన్య, ఐలారపు మానస, దొడ్ల అరుణ,యాంసాని సంధ్య, తోండ్ల మౌనిక,మర్రి భవిత, దొడ్ల శ్రీలత,అనుముల కావ్య,అనుముల అనూష,కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్, డైరెక్టర్ గుర్రం దివాకర్, ప్రిన్సిపాల్ కోట సదయ్య, చింతల దేవామని, మెట్టు శ్రీకాంత్, పి శ్వేత డి స్వాతి,ఎం శ్రీలేఖ, కే అర్చన, టీ కావ్య,పి కావ్య,బి రమ్యశ్రీ,కే అరుణ, మానస, డి స్రవంతి,స్వరూప, రజిత,అశోక్,క్రాంతి, హరీష్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఎస్ బి ఐ డైరీ మరియు క్యాలెండర్ వితరణ...

ఆర్మీ మాజీ సైనికుడు ఆకే పోగు మైరాముడు. జోగులాంబగద్వాలజిల్లా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి చౌరస్తా సివిఆర్ వెంచర్,లో ఆర్మీ మాజీ సైనికుడు,మైరాముడునూతనగృహంనిర్మాణం దగ్గర భారతీయస్టేట్ బ్యాంకు డైరీ మరియు క్యాలెండర్ నుఇటిక్యాల ఎర్రవల్లిఉమ్మడిమండలాలభిఆర్ఎస్అధ్యక్షులుపుట్టానుదొడ్డిమహేశ్వరరెడ్డికి. ఆర్మీమాజీసైనికుడుమైరాముడు చేతులమీదుగావితరణచేయడం జరిగింది. ఈసందర్భంగాఆర్మీమాజీసైనికుడుఆకేపోగుమైరాముడు,సీనియర్,హెడ్ఆర్మీగార్డ్. స్టేట్,యూనియన్,సబ్,స్టాప్,ఆర్గనైజింగ్,సెక్రెటరీహైదరాబాద్ సర్కిల్ మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్ద బ్యాంకుమరియువిదేశాలలో కూడాస్టేటుబ్యాంక్ బ్రాంచ్,లుఎన్నోఉన్నవనీఆయనతెలియజేశారు స్టేట్,బ్యాంక్,ఆఫ్,ఇండియాలోపనిచేస్తున్నందుకు నేను గర్విస్తున్నాను. భారతదేశంలోని,ప్రతియువతీ,యువకులు స్టేట్.బ్యాంకుఆఫ్ఇండియాలోఉద్యోగంఎంచుకోవడంచాలామంచిదనిమైరాముడుతనఅభిప్రాయంవెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలోఏమాణిక్యమ్మఅలంపూర్,జోగులాంబదేవాలయంకమిటీమాజీమెంబర్,ఏరంజిత్ రావు, బి ఆర్ ఎస్ కార్యకర్త,వెంకటన్నరైల్వే రిటైర్డ్ వి గోకారి మేస్త్రి, నరసింహులుతాపీమేస్త్రి,తదితరులుపాల్గొన్నారు.

# జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థి సాయి అర్చన



ప్రజాగొంతుక,చౌడాపూర్:ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగంలో విండ్ అండ్ సోలార్ బేసిడ్ ప్యాడి హార్వెస్టర్ అనే ప్రాజెక్టు మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి పాఠశాలలో చదువుతున్న బి. సాయి అర్చన 9వ సీనియర్ విభాగంలో తృతీయ బహుమతి సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది.7, 8, 9 తేదీలలో రాష్ట్రస్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ ను కామారెడ్డి జిల్లాలో నిర్వహించగా 33 జిల్లాల నుంచి బాల వైజ్ఞానిక్ ప్రదర్శిని సైన్స్ ఫెయిర్కి వచ్చిన 500కి పైగా ప్రాజెక్టులతో పోటీపడి జాతీయస్థాయికి తృతీయ బహుమతి గా అర్హత సాధించింది.ఈ ప్రాజెక్టు విండ్ అన్డ్ సోలార్ బేస్డ్ ప్యాడి హార్వెస్టర్ను చిన్న సన్న కారు పేద రైతులు వరి పంట నాటిన తర్వాత పంటను కోయడానికి పెద్ద పెద్ద హార్వెస్టర్ల యొక్క ఖర్చులు భరించలేక సొంతంగా చేసుకోలేక ఖర్చుల భారాలు ఎక్కువై అప్పులపాలై కుటుంబ భారాన్ని మోయలేక కష్టాలు పాలైన వారి తల్లిదండ్రులను చూసినటువంటి విద్యార్థి తన పాఠశాలలో చదువుతున్నటువంటి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు జి రవికుమార్ తో తన సమస్యను చెప్పుకోగా తన ఆలోచనలకు అనుగుణంగా రవికుమార్ ప్రోత్సాహంతో విద్యార్థి సాయి అర్చన పేద రైతులు, ఒకటి రెండు మూడు ఎకరాలు ఉండేటటువంటి రైతులు సులభంగా తమ పొలం నుంచి వరి పంటను కలెక్ట్ చేసుకునేటటువంటి యంత్రాన్ని రూపొందించడం జరిగింది. ఈ యంత్రం కేవలం వరి పంట నుండి వడ్లను మాత్రమే వేరు చేస్తుంది. అంతేకాక ఇది స్వయం చాలకంగా అంటే సోలార్ ఎనర్జీ మరియు విండ్ ఎనర్జీతో పని చేస్తుంది. తద్వారా రైతులు తమ పంటను సులభంగా ఎన్నిసార్లు అయినా ఎప్పుడైనా కరెంటుతో పని లేకుండా పెట్రోల్, డీజిల్ తో పని లేకుండా తమ పంటచేళ్ళ నుండి వరిని సులభంగా హార్వెస్ట్ చేసుకోవచ్చు. అదే విధంగా పెద్దపెద్ద యంత్రాలు వెళ్లలేని పొలాలకు కూడా సులభంగా చేరుకుని తక్కువ స్పేస్ ఆక్రమించేటట్లు మరియు తేలికగా ఉండేటట్లు చిన్నపిల్లలు కూడా దీనిని నడపగలిగేటట్లు రూపొందించడం జరిగింది. అంతేకాక ఈ యంత్రము సైకిల్ కు గాని బైక్ కు గాని ట్రాలీ బండిలా కట్టుకొని పొలానికి కానీ, మార్కెట్ యార్డ్కు కానీ రైస్ మిల్లుకు గాని సులభంగా తీసుకొని వెళ్లేటట్లు రూపొందించడం జరిగింది. అంతేకాక ఈ యంత్రము మల్టీపర్పస్ గా వ్యవసాయ పనుల్లో ఉపయోగించేటట్లు రూపొందించడం జరిగింది. దీని ద్వారా వ్యవసాధారులకు భారీగా ఖర్చులు తగ్గించి ఆర్థిక సుస్థిరతను పెంచి ఆత్మహత్యలను నివారించడమే తన ధ్యేయమని విద్యార్థి చెబుతుంది. గైడ్ టీచర్ జి రవికుమార్ విద్యార్థి యొక్క మంచి ఆశయాన్ని అర్థం చేసుకొని తన ఆలోచనలకు అనుగుణంగా యంత్రాన్ని రూపొందించడంలో సఫలీకృతుడై జాతీయ స్థాయికి తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు జాతీయ స్థాయికి మరికొన్ని రైతులకు ఉపయోగపడే విధంగా యంత్రంలో మరికొన్ని మార్పులు చేసి ప్రదర్శిస్తానని చెప్తుంది. పాఠశాల ఉపాధ్యాయులు కోటి రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బి. సాయి అర్చనను మరయు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జి రవికుమార్ ను అభినందించడం జరిగింది.కొత్తపల్లి గ్రామస్తులు తమ విద్యార్థి సాధించిన ఘనతను మరియు ఉపాధ్యాయుడు రవికుమార్ ను అభినందించడం జరిగింది.



# పొలాల్లో దుక్కి దున్నే వేళ పక్షుల కనువిందు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం  పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా యాసంగి పంటల సీజన్ ఉత్సాహంగా కొనసాగుతోంది. రైతులు పొలాల్లో దుక్కి దున్నే పనులను ముమ్మరంగా చేపడుతుండగా, ఆ దృశ్యాలు ప్రకృతి సోయగాన్ని చాటుతున్నాయి. ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నే సమయంలో మట్టిలో నుంచి బయటపడే పురుగులు, కీటకాలను ఆహారంగా చేసుకునేందుకు తెల్లని పక్షులు గుంపులుగా చేరి సందడి చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఎగురుతూ, నేలపై కూర్చుంటూ ఆహారం వెతుక్కుంటున్న పక్షుల కదలికలు రైతులకే కాదు, దూరం నుంచి చూస్తున్న వారికి కూడా కనుల పండువగా నిలిచాయి. నీటితో నిండిన పొలాలు, చుట్టూ పచ్చని చెట్లు, వాటి మధ్య ట్రాక్టర్ చుట్టూ తిరిగే పక్షుల సమూహం సహజ వ్యవసాయానికి ప్రతీకగా కనిపించింది. ఈ దృశ్యం ప్రకృతివ్యవసాయం మధ్య ఉన్న అనుబంధాన్ని మరోసారి గుర్తు చేస్తూ, రైతులకు ఉత్సాహాన్ని కలిగించింది. యాంత్రిక వ్యవసాయంతో పాటు ప్రకృతి సహకారం కూడా ఎంత ముఖ్యమో చాటే ఈ సంఘటన గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.




# నల్గొండ బస్టాండ్ లో దొంగల కలకలం....

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:10నల్గొండ బస్టాండ్ జనాల హడావిడి అక్కడే మొదలైంది 'మగవేషం మాయ' కథ బస్టాండ్‌లో ప్రయాణికుల జేబు లకు చిల్లులు అవుతున్నాయి..బ్యాగులు కట్ అవుతున్నాయి..దొంగల వల్ల ప్రయాణికులు అయోమయంలో పడుతున్నారు...దొంగ ఎవరు అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు!అంతా ఎవడో దొంగ గాడే చేశాడని అనుకున్నారు..కానీ ట్విస్ట్ అక్కడే ఉంది!మగవేషంలో గడ్డం ముసుగులో..అమాయకుడిలా తిరుగుతున్నది ఒక ఘరానా కిలాడి లేడీ అని ఎవ్వరూ ఊహించలేదు!బాధితుల ఫిర్యాదులు అందుకున్న నల్గొండ టూ టౌన్ ఎస్ఐ వై. సైదులు రంగంలో కిడఅక్కడితో కథ టర్న్ తీసుకుంది!బస్టాండ్‌లో సినిమా షూటింగ్ లేదు.. కానీ! ఇది క్రైమ్ సీన్" అంటూ క్రైమ్ సిబ్బంది రంగంలోకి దిగారు...కానిస్టేబుల్ శంకర్, లావూరి బాలకోటి టెక్నాలజీ అస్త్రాలతో కిలాడి అడుగుల్ని ట్రాక్ చేశారు.చివరికి మగవేషం తెర లేపారు..అసలు రూపం బయటపడింది..మగ వేషం ధరించి అమాయక ప్రయాణికులను మోసం చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా కిలాడి లేడీ పసుపులేటి రేణుక తోపాటు ఆమె సహచరుడు అరవింద్  అదుపులో తీసుకున్నారు..బస్టాండ్‌లో మొదలైన కథ స్టేషన్‌లో సీరియస్ క్లైమాక్స్‌కు చేరిందినిందితులను అరెస్టు చేసి జైలుకు తరలించారు టూ టౌన్ పోలీసులు..ఈ కేసులో కీలక పాత్ర పోషించి నేరాన్ని ఛేదించిన టూ టౌన్ ఎస్ఐ వై. సైదులు మరియు సిబ్బంది అయిన ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ విజయ,కానిస్టేబుల్ సాగర్ల శంకర్, లావూరి బాలకోటి లను నల్గొండ టౌన్ డి.ఎస్.పి శివరాం రెడ్డి మరియు సిఐ రాఘవరావు ప్రత్యేకంగా అభినందించారు..



# వాలీబాల్ టోర్నమెంట్ కు సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు ఆంక్షరెడ్డికిఆహ్వానం

ప్రజా గొంతుక చేర్యాల :  పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే ఆటల పోటీలకు ముఖ్యఅతిథిగా రావాలని శనివారం రోజు చేర్యాల ప్రాంత యువజన నాయకులు సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే టోర్నమెంట్ కి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ యువకులు వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూమని బాలరాజు,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ మెడిచెల్మి రాకేష్, మండల  యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు అనుముల రాజశేఖర్ రెడ్డి, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జంగిటి వేణు పాల్గొన్నారు.

# మాజీ గవర్నర్ చేతుల మీదుగా అకూనూరు ఉపసర్పంచ్ కిసన్మానం



ప్రజా గొంతుక చేర్యాల: సిద్దిపేట జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కురుమ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆకునూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన కడారీ పల్లవి-భాస్కర్ కురుమ కు బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్ మాట్లాడుతూ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ లాంటి గొప్ప వ్యక్తి చేతులు మీదుగా సన్మానం పొందడం అదృష్టంగా భావిస్తూ రానున్న రోజుల్లో ఆకునూరు గ్రామపంచాయతీని సర్పంచ్, పాలకవర్గం సహకారంతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.




# చేర్యాల సిఐగా బాధ్యతలు స్వీకరించిన బానోత్ రమేష్.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణ నూతన సిఐ గా బానోత్ రమేష్ శనివారం రో జు బాధ్యతలను స్వీకరించారు. చేర్యాల సిఐగా పనిచేసిన ఎల్ శ్రీను బదిలీపై వెళ్లడంతో నూతన సీఐగా బానోత్ రమేష్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ బానోత్ రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజలకు రక్షణగా పోలీసు వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్తానని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు.



# స్నేహితురాలి పిల్లలకుతోటి స్నేహితుల ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక చేర్యాల: తమతో కలిసి చదువుకున్నా స్నేహితురాలి పిల్లలకు ఆర్థిక సాయం అందించి, నలుగురికి స్ఫూర్తిగా నిలిచిన సంఘటన అకూనూరు గ్రామంలో జరిగింది. మండల కేంద్రమైన కొమురవెల్లి ఉన్నత పాఠశాల 2006-07 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన స్నేహితులంతా కలిసి 40,000 రూపాయలు ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నరు. కొమురవెల్లి గ్రామానికి చెందిన సార్ల భాగ్య ఆకునూరు గ్రామానికి చెందిన కొయినేని మహేందర్ తో 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు, పిల్లలు జన్మించిన రెండు మూడేళ్లకు తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. 14సంవత్సరాలుగా పిల్లలను తల్లి ఒక్కతే సాకుతూ వచ్చింది. వారం రోజుల క్రితం తల్లి కూడా బ్లడ్ క్యాన్సర్ తో మృతి  చెందడంతో పిల్లలిద్దరూ అనాధలుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న భాగ్య స్నేహితులు  స్పందించి తలో చేయి వేయడంతో 40,000 లను శనివారం రోజు ఆకునూరు గ్రామానికి వెళ్లి స్నేహితురాలి పిల్లలకు అందజేశారు.

# మంత్రుల సభ నేపథ్యంలో

## కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్. ట్రాఫిక్ మళ్లింపు.



ప్రజా గొంతుక న్యూస్/గోదావరిఖని రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ కు ఐటీ శాఖ మంత్రివర్యులు, మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి శ్రీ రాజ్యలక్ష్మి గార్డెన్స్ మార్కండేయ కాలనీ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్  సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. గోదావరిఖని లో  ట్రాఫిక్  మళ్లింపు,గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీ( ఎగ్జిబిషన్ గ్రౌండ్) యందు ప్రభుత్వ కార్యక్రమం సందర్భంగా మంత్రులు రానుండగా  ఆదివారం రోజున ట్రాఫిక్ మళ్లింపు  చేసినట్లుగా గోదావరిఖని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.గోదావరిఖని" బస్ స్టాండ్ కు వెళ్లేవారు గాంధీ చౌక్ నుండి న్యూ అశోక్ టాకీస్ మీదుగా,జియం ఆఫీస్ ముందు నుండి ఆర్ టి సి బస్ స్టేషన్ వెళ్ళాలి, ఆర్ టి సి బస్ స్టేషన్ నుండి గాంధీ చౌక్ వచ్చేవారు కూడా  జిఎం ఆఫీస్ మీదుగానే వేళ్ళాలి ,మార్కండేయ కాలనీ నుండి గాంధీ చౌక్ వెళ్లే వారు కూడా మున్సిపల్ ఆఫీస్ మీదుగా, ఆర్టీసీ బస్ స్టాండ్ నుండి గాంధీ చౌక్ వేళ్ళాలని సూచించారు, లేదా అశోక్ నగర్ నుండి రీగల్ సెంటర్ మీదుగా గాంధీ చౌక్ వెళ్ళాలని ఏసీబీ కోరారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ,సభా ప్రాంగణంలో వేదిక, పబ్లిక్ గ్యాలరీ, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలు, వి ఐ పి, పబ్లిక్ వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, సభకు హాజరు అయ్యే వారికోసం ఏర్పాట్లు చేసిన భోజనాల ప్రాంతంలో, తదితర భద్రత ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సభ ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని ఏసీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,లింగమూర్తి, మంథని సీఐ బి. రాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం11 జనవరి2026



## దేవాలయ అతిథి గృహాలను రాజకీయ పార్టీ కార్యాలయంగా మార్చిన బీఆర్ఎస్ నాయకులు.

ప్రజా గొంతుక కొమురవెల్లి : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం అతిథి గృహంకు ఇంతకు మునుపు లేని విధంగా పార్టీ ఫ్లెక్సీలు కట్టి పార్టీ కార్యాలయంగా మార్చి వేయడం చాలా బాధాకరమైన విషయం అని స్థానికులు చెబుతున్నారు. అతిథి గృహం రాజకీయ నాయకులు వాడడం ఒక ఎత్తైతే, అతిథి గృహంలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం గతంలో కొంతమేర జరిగిన ఇలా దేవాలయ అతిథి గృహానికి ఫ్లెక్సీలు కట్టడం ఇదే తొలిసారి. ఇలాంటి సంస్కృతిని పెంచి పోషించడం దేవాలయ పవిత్రతను దెబ్బతీస్తుంది అని, శనివారం రోజున కొమురవెల్లికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వచ్చినప్పుడు వారి అతిథి గృహంలో ఉన్న సమయంలో ఇలా ఫ్లెక్సీలు కట్టి పార్టీ నాయకులు ఫోటోలు దిగడంతో స్థానికంగా చర్చనీయం అయ్యింది. ఈ విషయంలో దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి అని స్థానికులు కోరుతున్నారు.



## చేర్యాల పట్టణ రజక కుల సంఘం ఎన్నిక.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణంలోని స్థానిక మడేలయ్య గుడి దగ్గర పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో జరిగినటువంటి ఎన్నికలో రజక సంఘం పట్టణ అధ్యక్షునిగా శివగారి అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు ఎన్నికైన శివగారి అంజయ్య మాట్లాడుతూ పట్టణ రజక సంఘ సభ్యులందరికీ కృతజ్ఞత తెలుపుతూ సంఘము అభివృద్ధి విషయంలో ముందుండి తోడ్పడుతానని తెలిపారు. పాలి వారి పెద్ద మనుషులుగా తుమ్మలపల్లి అంజయ్య. శనిగారి యాదగిరి. బసవరాజు యాదగిరి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలోఎన్నికైనటువంటి నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులు చెనిగారి రవి,ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, రాచకొండ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల పరశురాములు, చెనిగారి రాజు, కార్యదర్శి బస్వరాజు యాదగిరి, కోశాధికారి బస్వరాజు శ్రీశైలం, శెనిగారి విష్ణువర్ధన్,సలహాదారులుగా మద్దూరి నర్సింలు, గుడ్ల చంద్రం,శెనిగారిమల్లేశం, తుమ్మలపల్లి బాలయ్య, రాచకొండ సత్యం, తుమ్మలపల్లి కిరణ్ తదితరులను నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.



## పత్రిక యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి10) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుపై, తనపై అసత్య వార్తలు రాసిన పత్రిక యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న) డిమాండ్ చేశారు. ఇందుకుగాను శాయంపేట మండల కేంద్రంలో న్యూస్ వ్రాసిన వార్తల ప్రతులను కాంగ్రెస్ నాయకులు శనివారం దగ్ధం చేశారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ న్యూస్ పత్రిక యాజమాన్యం ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే పై తనపై అసత్య కథనాలు రాసి మనోవేదనకు గురి చేశారని ఆవేదన చెందారు. ఇందుకుగాను నిరసన తెలియజేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సాధారణ కేసులను నమోదు చేశారని అన్నారు. ఇప్పటికైనా పత్రికా యాజమాన్యం బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో పోలీసులు వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యేంతవరకు శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారపల్లి వరదరాజు, మసికే కుమారస్వామి, రేణికుంట్ల సదయ్య, ముక్కెర ప్రేమ్ సాగర్, వినుకొండ శంకరాచారి, రంగు బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పై తప్పుడు కథనాలు జగ్గారెడ్డి తీవ్రఖండన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /హైదరాబాద్ బ్యూరో :- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న నిరాధార కథనాలను టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. గత కొద్ది రోజులుగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలు ప్రచారం చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఆధారాలు లేకుండా వ్యక్తిత్వ హననం చేసే విధంగా వార్తలు రాయడం సరికాదని స్పష్టం చేశారు. ఎదుటి వ్యక్తిపై బురదజల్లే రాజకీయ సంస్కృతి మంచిది కాదని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జగ్గారెడ్డి విమర్శించారు. రాజకీయంగా విభేదాలు ఉన్నా, అవి విధానాల పరంగా ఉండాలి గానీ వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయడం సరికాదన్నారు. ఎవరైనా దురుద్దేశపూర్వకంగా ఇలాంటి వార్తలు రాయాలని ప్రోత్సహించినా, అది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడని, ఆయనపై సాగుతున్న తప్పుడు ప్రచారాలను ప్రజలే తిరస్కరిస్తారని జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



## ప్రజల మన్ననలను పొందిన మిఠాయి పొట్లం

ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కురివెల్ల ప్రవీణ్ ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 10)సూర్యాపేట:ఏడాది కాలంగా ప్రజల మన్ననలను పొందిన మిఠాయి పొట్లం ను పట్టణ ప్రజలు అదే తరహాలో ఆదరించాలని ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కురివెల్ల ప్రవీణ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని మహావీర్ పుడ్ కోర్టు ను ఎంజీ రోడ్ కు శనివారం నూతన ఆవరణం లోకి మార్చబడిందని టేస్ట్ కు కేరాఫ్ మిఠాయి పొట్లం అని తెలిపారు.నిర్వహకులు దొడ్డి లక్ష్మీ నారాయణ,పాలవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాణ్యమైన వివిధ రకాల మిఠాయి పొట్లాలను వినియోగదారుల కు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, వాసవి క్లబ్ మాజీ గవర్నర్ రాచర్ల కమలాకర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీ కాంత్,శింగిరికొండ రవీందర్, యువ వ్యాపారవేత్త చల్లా లక్ష్మి ప్రసాద్,కర్నాటి రవీందర్,మిట్టపల్లి రమేష్, వెంకట్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు



## వార్షికోత్సవానికి హాజరైన ఎంపీ రఘునందన్ రావు

ప్రజా గొంతుక కూకట్పల్లి ప్రతినిధి కూకట్‌పల్లి పి.ఎన్.ఎమ్ హై స్కూల్ 52‘వ వార్షికోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘునందన్ రావు గారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు గారితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, స్కూల్ చైర్మన్ శ్రీ సిహెచ్ హనుమంతరావు గారు కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథి రఘునందన్ రావు గారికి ఘనంగా స్వాగతం పలకగా ఎన్.సి.సి విద్యార్థులు అతిథులకు గౌరవ వందనం చేశారు. కార్యక్రమం ప్రారంభంలో వందేమాతరం గీతం రచించబడిన 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కార్యక్రమంలో పాల్గొన్న అందరూ కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.అనంతరం అతిథులను వేదికపైకి ఆహ్వానించి, జ్యోతి ప్రజ్వలనతో అధికారికంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజల సమక్షంలో ఉత్సాహంగా కొనసాగాయి.



## గుజరాత్ లో గల సోమనాథ్ ఆలయంపై 1026 జనవరిన మహమ్మదు గజిని దాడి.

అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ జనవరి/11బిజెపి మండల అధ్యక్షుడు ఉమ్మ సుధాకర్ రెడ్డి.మహమ్మద్ గజిని దాడి చేసి 2026 నాటికి 1000 సం లు పూర్తవుతున్నాయి. 1951 లో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మానం జరిగి 75 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని గౌరవ మన ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సోమనాథ్ ఆలయంలో సహస్ర సంకల్ప యాత్రను ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ లో బాగంగా అశ్వాపురంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు, నాయకులు, హెచ్ డబ్ల్యు పి.(ఎం) కాలనీలో గల శివాలయంలో అభిషేకంతో పూజలు చేయడం జరిగింది





## బాధిత కుటుంబాలను పరామర్శించిన పగడాల కాళీప్రసాద్

ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ (జనవరి10 ) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామ సర్పంచ్ మోరె రాజేశ్వరరావు తల్లి ద్యాక సమ్మక్క మరియు బొల్ల సమ్మయ్య లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిజెపి పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి మాజి మండల అధ్యక్షుడు బలవంతుల రాజు, ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, ఉపాధ్యక్షులు పూజారి రవి, పీసాల సాంబయ్య, బూత్ అధ్యక్షులు యదా కుమార్, వార్డు మెంబర్ కుక్కముడి కిరణ్,నరేశ్ కిరణ్, రఘు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యపు నీడన అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ..

అశ్వాపురం మండల ప్రజా గొంతుక న్యూస్ జనవరి/11 మండలం పరిధిలోని మల్లెల మడుగు సెక్టార్ లో నిర్లక్ష్యపు నీడన అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ కొనసాగుతోంది. ఇందుకు ఉదాహరణ ఈ సెక్టార్ పరిధిలోని సత్యనారాయణపురం అంగన్వాడి కేంద్రమే. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు అంగన్వాడీ కేంద్రానికి తాళాలు ఉండడం గమనార్హం. అంగన్వాడీ కేంద్రాలకు ఎటువంటి సెలవు దినాలు లేకపోయినా టీచర్ గాని, ఆయా ఎవరూ లేకుండా అంగన్వాడీ కేంద్రాలు మూసేయడంపై ఆ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ అందరికీ అంగన్వాడి కేంద్రం మూసి ఉండడం పై ఆ సెక్టార్ సూపర్వైజర్ ని వివరణ కోరగా ఆ కేంద్రం ఎందుకు మూసారో నాకు తెలియదని సమాధానం ఇవ్వడం కోసం మెరుపు. సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ సెక్టార్లోని కేంద్రాల నిర్వహణపై పర్యవేక్షణ చేయాలని పలువురు కోరుతున్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# గ్రామ యువకుడి ఆరోగ్యానికి అండగా నిలిచిన సర్పంచ్.

ప్రజా గొంతుక కొమురవెల్లి : మండలంలోని గురువన్నపేట గ్రామానికి చెందిన గుర్రాల స్వామి ఎన్నో రోజులుగా రైనోప్లాస్టీకి సంబంధించిన ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని గమనించిన సర్పంచ్ తమకు ఇచ్చిన మాటకు కట్టుబడి, వైద్య సహాయం పేరుతో తన సొంత ఖర్చులతోనే అవసరమైన శస్త్రచికిత్సను విజయవంతంగా చేయించారు. శస్త్రచికిత్స పూర్తయ్యిన అనంతరం, శనివారంరోజున సర్పంచ్ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి స్వామిని పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. యువకుడికి ధైర్యం చెప్పి, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, గ్రామ ప్రజల ఆరోగ్యం పట్ల సర్పంచ్ ఎంత బాధ్యతగా, శ్రద్ధగా వ్యవహరిస్తారో చూపించే మంచి ఉదాహరణ అని నిరూపించుకున్నారు. అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలబడే ఇలాంటి నాయకత్వం మన గ్రామానికి ఉండటం నిజంగా అదృష్టం అని అన్నారు. ఇలాంటి సేవాభావంతో ముందుకు సాగుతున్న సర్పంచ్ కి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# సోమనాథ్ మందిర ధ్వంసానికి

## వెయ్యేళ్లు: అచ్చంపేటలో ప్రత్యేక శైవ పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జ్యోతిర్లింగాలలో మొదటి శైవ క్షేత్రమైన సోమనాథ్ మందిరాన్ని గజనీ మహమ్మద్ ధ్వంసం చేసి వెయ్యి సంవత్సరాలు పూర్తైన సందర్భంగా అచ్చంపేటలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అచ్చంపేటలోని ఉట్లకొనేరు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి శివలింగానికి శివ స్వాములు, అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భజన కీర్తనలు ఆలపిస్తూ శివ నామస్మరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణం అంతా "హర హర మహాదేవ", "జై శ్రీ రాం" అనే నినాదాలతో మార్మోగింది. భక్తులు సోమనాథ్ మందిర వైభవాన్ని గుర్తు చేసుకుంటూ శైవ సంప్రదాయ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.



# సీనియర్ జర్నలిస్టు టీ కే లక్ష్మణరావు సంస్మరణ సభ

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాధె నవీన్):వరంగల్ జిల్లా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు టికే లక్ష్మణరావు సంస్మరణ సభ శనివారం నగరంలోని సికేఎం కళాశాల మైదానంలో టి డబ్ల్యూజెఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు జక్కుల విజయకుమార్,కార్యదర్శి బొట్ల స్వామిదాసు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ...లక్ష్మణరావు మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి,సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. లక్ష్మణరావు ఆశయ సాధన కోసం టి డబ్ల్యూ జె ఎఫ్ సభ్యులు కృషి చేయాలని కోరారు. అనంతరం టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ....లక్ష్మణరావు ఆశయాలు సాధనకు జర్నలిస్టులందరూ తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి జర్నలిజం విలువలు కాపాడుతూ హక్కుల సాధనకు నిరంతరం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్,సంయుక్త కార్యదర్శి బావండ్లపల్లి కిరణ్ కుమార్,సహాయ కార్యదర్శి రాంపెల్లి శ్రీనివాస చారి,జి మొగిలి,కన్నాల రవి,గ్యాధె నవీన్,వి రాజు,చీకటి వంశీ,వారణాసి మోహన్,కోడెపాక శ్రీకాంత్,హనుమకొండ విజయ్ కుమార్,పోలేపాక మధు,కార్తీక్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# పలువురు బిజెపి నాయకులను అభినందించిన మండల అధ్యక్షుడు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు
గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలిచిన సభ్యులను, బిజెపి పార్టీ లో నూతనంగా ఎన్నికైన నాయకులు,బీజేవైఎం నాయకులు పొన్నం మణికాంత్ నారాయణరావ్ పల్లి ఉపసర్పంచ్ గా గెలుపొందగా వారిని, గట్టెపల్లి వార్డు సభ్యునిగా గెలుపొందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులుగా నియామకమైన కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా నియామకమైన మల్కా భాగ్యలక్ష్మి లను బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ్ రెడ్డి తో కలిసి సన్మానించిన బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కందునూరి కుమార్, శేఖర్ మాస్టర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# నవశకం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుంది

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ది 18-, 1-2026, న ఉదయం 10 గంటలకు, ఎర్రుపాలెం మండల కేంద్రంలో గల జడ్పీపీఎస్ ప్రభుత్వ పాఠశాల నందు నిర్వహించబడుతుంది. గణతంత్రం దినోత్సవం రోజు అనగా 26-,1-2026, న, మీనవోలు భాస్కర స్కూల్ నందు బహుమతి ప్రధానోత్సవం ఉంటుంది ఎంట్రీ ఫీజు 50 రూపాయలు మాత్రమే ఐదవ తరగతి నుండి, ఇంటర్మీడియట్ వరకు, తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష పత్రం, ఉంటుంది. సైన్సు మ్యాథమెటిక్స్ ఇంగ్లీష్ జీకే రాజ్యాంగం కంప్యూటర్ తదితర అంశాలపై పరీక్ష పత్రం ఉంటుంది దయచేసి గమనించగలరు. బహుమతి ప్రధానోత్సవాలు మొదటి ద్వితీయ తృతీయ మరియు, స్పెషల్ బహుమతులు ఉంటాయి

ఇట్లు
నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు
మేకల రమేష్ 9581136068
నవశకం ఎర్రుపాలెం మండల అధ్యక్షులు మారబత్తుల మోహన్ రావు 9347087887
నవశకం ప్రధాన కార్యదర్శి సగుర్తి వెంకట్ 9652791564

# కూలీదంపతులకుమారుడు ఖో ఖో ఆటలో కర్ణుడు



జగిత్యాల జిల్లా జనవరి 10 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లోని రాములపల్లి గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బిడుదుల సాయవ్వ లచ్చయ్య ల ఏకైక కుమారుడు నరేష్ చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఏడ్యూకేషన్ ఉన్నత విద్య చదువుకుని తన ఇష్టమైన ఖో ఖో ఆటలో చిన్ననాటి నుండి మక్కువతో ఎన్ని కష్టాలు ఎదురైనా గురువులు మరియు అమ్మ నాన్నల ప్రోత్సహకంతో వెనకడుగు వేయకుండా జాతీయ స్థాయి జట్టులో ఆడుతూ సత్తా చాటుతూ రాములపల్లి గ్రామానికి పేరు ప్రఖ్యాత తేవడం జరుగుతుంది అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లానుండి నలభై రోజుల క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా నుండి ఏకైక క్రీడాకారుడిగా ఎశీపికావడం మనకి ఎంతో గర్వకారణం తెలంగాణ ప్రభుత్వంఆరు కోట్లుతో సీఎం రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్కాజిపేట్ (వరంగల్) లో జనవరి పదకొండు తేదీ నుండి పదహారు తేదీ వరకు జరుగుతున్నటువంటి యాభై ఎనిమిదవ సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ కి తెలంగాణ పురుషుల జట్టుకు ఎశీపికకావడం విశేషంనరేష్ ఇరవై సార్లు జాతీయస్థాయి లో పాల్గొనడం జరిగింది పలుమార్లు జాతీయ జట్టుకు నాయకత్వం వహించి జట్టు నీ ముందుండి నడిపించడం మరియు ఎన్నో పథకాలు తెలంగాణ జట్టుకి అందించడం జరిగింది ఈ సందర్భంగా వారిని కుటుంబసభ్యులు మరియు గ్రామస్థులు అభినందించారు.




# సెయింట్ మేరీస్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ ప్రతి పండగ నేపథ్యాన్ని దానిలోని సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని పండగలు మనలోని ఒంటరి తనాన్ని పోగొట్టి మనమందరం ఒక్కటే అనే భావనను మనలో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. కవి వ్యాఖ్యాత తెలుగు ఉపాధ్యాయులు పాఠశాల పి. ఆర్. ఓ. రంగరాజు ప్రసాద్ సంక్రాంతి పండగ విశిష్టతను జరుపుకోవలసిన అవసరాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు. బాలికలకు నిర్వహించిన ముగ్గుల పోటీల లో రంగరాజు సంధీష , గీతాంజలి,త్రివేణి న్యాయ నిర్ణేతలుగా విచ్చేశారు. ప్రిన్సిపాల్ జైమోన్ థామస్,జైపాల్ రెడ్డి,రాజిరెడ్డి,ప్రమీల, నర్మద,శైలజ,వాణిశ్రీ,సరిత, సంపత్,పృథ్వీ,సాగర్గుణవర్ధన్,హేమలత, నరసింహా,రాజు,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# జర్నలిస్టులకు ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి




బిజెపి పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ పగడాల కాళీ ప్రసాద్ ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (జనవరి10) : హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న జర్నలిస్టుల పట్ల పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యవహరించిన తీరు అత్యంత సిగ్గుచేటని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ పగడాల కాళీప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం పరకాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాళీప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలో నాలుగో స్తంభంగా ఉంటూ, అనేక సాధక బాధకాల మధ్య విధులు నిర్వర్తిస్తూ వార్తలు సేకరించే జర్నలిస్టులను కించపరచడం సరికాదన్నారు. ప్రజాప్రతినిధిగా ఉండి జర్నలిస్టులు కలిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకపోగా వారిపట్ల పట్ల అహంకారపూరితంగా వ్యవహరించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసిన ఎమ్మెల్యే వెంటనే వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కేయాలని చూడటం ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదని హితవు పలికారు. ఎమ్మెల్యే తన నిరంకుశ ధోరణిని వీడి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఆర్పి జయంత్ లాల్ కోలనుపాక భద్రయ్య పూర్ణచారి చందుపట్ల రాజేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం పాలకుర్తి తిరుపతి జిల్లా నాయకులు సిరంగి సతీష్ కుమార్, కుక్కల విజయ్ కుమార్, మార్త బిక్షపతి బండి రవి మార్త రాజభద్రయ్య బాసాని సోమరాజు రాజవీరు దంచనాల సత్యనారాయణ మహిళా నాయకురాలు వేలిశెట్టి శారద సదారాణి దంచనాల కిరణ్ కోడల లింగమూర్తి, పైండ్ల రంజిత్ కానుగుల గోపీనాథ్, బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్ ఆకుల శ్రీధర్ సాద మధుకర్ తడుక విక్రమ్ దాసరి వెంకటేశ్వర్లు ఉడుత చిరంజీవి కృపేందర్ రెడ్డి బీరం రాజు రెడ్డి సారంగా నరేష్ కాగితపు చంద్రమోహన్, గునిగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం11
జనవరి2026

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆశీర్వదించండి.అభివృద్ధిలో స్పీడ్ పెంచుతాం,మరో 15 కోట్లసుల్తానాబాద్ పట్టణాభివృద్ధికి పనులకు భూమి పూజ చేసినపెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధిలో మరింత వేగం పెంచుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని 11,13,14,15 వార్డుల్లో శనివారం ఇందిరమ్మ



ఇళ్లకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. రూ.20 కోట్లతో ఇప్పటికే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మరో 15 కోట్ల రూపాయలను సమకూర్చను ఉన్నట్టు తెలిపారు. సుల్తానాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం రూ. 8.30 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పూసాల శంభుని కుంట చెరువును కూడా మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. శంభునికుంట నుండి ఆరేపల్లి వరకు రోడ్డు ఆధునికరించి డివైడర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ పట్టణంలో రూ. ఆరున్నర కోట్లతో అంబేద్కర్ చౌరస్తా నుండి శాంతినగర్ వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఇందులో భాగంగా రెండు ఐర్లాండ్ లు నిర్మిస్తున్నామని, పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చి దిద్దడమే లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇండ్లతోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని కోరారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరి మహేందర్, గణేష్,అబ్బయ్య గౌడ్, గాజుల రాజమల్లు, శ్రీగిరి శ్రీనివాస్, సిద్ధ తిరుపతి, బిరుదు కృష్ణ, హౌసింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులును రెగ్యులర్ చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ డిమాండ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాధె నవీన్):వరంగల్ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మరియు ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా శివనగర్ తామర భవన్లో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మీటింగ్




నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డీ యూసఫ్ మరియు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇద్దరు మాట్లాడుతూ...ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరనీ వెంటనే రెగ్యులర్ చేయాలనీ (లేదా) 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ...నేషనల్ హెల్త్ మిషన్ లో గత 26 సంవత్సరాలుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరిలో రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్నారని కేంద్రము 60 శాతం నిధులు,రాష్ట్ర ప్రభుత్వాల 40 శాతం నిధులుతో నడుస్తున్నటువంటి స్కీం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈ సభ ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హసీనా బేగం,జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డీ. స్వప్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల సందర్శన.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ మండల కేంద్రంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శనివారం స్థానిక సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్ మున్సిపల్ కమిషనర్తో కలిసి అన్ని పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా



సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల లభ్యతను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సౌకర్యవంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తామని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# గ్రామీణ కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తోన్న కేంద్ర ప్రభుత్వం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ: ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లకావత్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని పేరు మార్పు పేరుతో నిర్వీర్యం చేసే కుట్రకు పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు.పథకం పేరు మార్చడం మాత్రమే కాకుండా,గ్రామీణ కూలీలకు ఇచ్చే పని దినాలను తగ్గించడం,వేతనాల చెల్లింపుల్లో తీవ్ర ఆలస్యం,కేంద్రం వాటా నిధులు సకాలంలో విడుదల చేయకపోవడం,రాష్ట్రాలపై అనవసరమైన నిబంధనలు విధించడం,పని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాల్సిన చట్టబద్ధ బాధ్యతను విస్మరించడం,సోషల్ ఆడిట్, మస్టర్ రోల్ వంటి ప్రక్రియలను క్లిష్టం చేయడం వల్ల కూలీలు పనులు పొందలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులను కేంద్ర ప్రభుత్వం కావాలనే నిలిపివేసి,లక్షలాది మంది గ్రామీణ కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం గ్రామీణ పేదల హక్కు అని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.టీపీసీసీ పిలుపు మేరకు ఫిబ్రవరి 26వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా దీక్ష,శాంతియుత ధర్నా, గ్రామ సభ తీర్మానం తదితర కార్యక్రమాల ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామని



తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి,డాక్టర్ రాజమౌళి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వంగాల కళ్యాణి,సేవాదళ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి,అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్ షరీఫ్, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్,దిశా సభ్యులు బక్క శ్రీను,డిసిసి ప్రధాన కార్యదర్శి వంగాల మల్లారెడ్డి,కొత్త కరుణాకర్ రెడ్డి,జనగామ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పిట్టల సతీష్,మహిళా కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షురాలు శ్రీలత,చింతకింది మల్లేష్,తాజా మాజీ కౌన్సిలర్ గాదపాక రామచంద్రం,మంత్రి శ్రీశైలం,బృంగి భాస్కర్,బోట్ల నర్సింగ రావు,వేముల మల్లేష్, కురుమ సంఘం నాయకులు జాయ మల్లేష్,బోట్ల నర్సింగ్ రావు,వికలాంగుల సంఘం అధ్యక్షుడు మేకల సమ్మయ్య,ఈదులకంటి వెంకటరెడ్డి ,ఇప్పలగడ్డ సర్పంచ్ రాజు,కళ్యాణం సమ్మయ్య,మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ అజారుద్దీన్,గౌస్,నోముల రాజు,సిద్ధం శివ,కాముని శ్రీనివాస్,కట్ట కృష్ణ, లింగాల రాజేందర్ రెడ్డి,వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్,విజయ్, మిద్దేపాక స్టాలిన్,ఆజాం,మంతపురి ప్రకాష్,పులిగిల్ల శివ,బిర్రు సత్యనారాయణ,అండాలు,కడకంచి లక్ష్మి, వార్డు అధ్యక్షురాలు అనిత, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలపై విశాల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి......

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: జనవరి:10 లేబర్ కోడ్స్, వి బి జి రాంజీ,విద్యుత్ సవరణ చట్టాలు రద్దయ్యే వరకు పోరాటాలు ఆగవు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలపై విశాల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం రైతాంగం సిద్ధం కావాలని కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, రైతు సంఘం మండల కార్యదర్శి నల్లబోతు సోమయ్య లు పిలుపునిచ్చారు. శనివారం నిడమనూరు లో కరపత్రం ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చిందని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వామపక్షాల మద్దతు తో 2005 లో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో పేదలు పొట్టలు కొట్టే విధంగా విబిజి రాంజీ జీ చట్టం తేవడం దుర్మార్గమైన చర్య అన్నారు.మోడీ సర్కార్ కనీస మద్దతు ధరల చట్టం చేయకపోగా విద్యుత్ సవరణ బిల్లు పేరుతో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజల పై భారం పడేవిధంగా కొత్త చట్టం తెచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ సహజ వనరులను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి విదానంగా మారిందని.ఈ విధానాల పైన పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించి



పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రైతు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ లో భాగంగా ఈనెల 8 నుండి 13 వరకు జీపు జాతల ద్వార గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. జనవరి 19న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలపైన ఇప్పుడు తెచ్చిన చట్టాల పైన నల్లగొండలో నిర్వహించే సభకు కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ జిల్లా కమిటి సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కుంచం శేఖర్, డి వై ఎఫ్ ఐ మండల అధ్యక్షులు వెంపటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ విధానాలతో రైతు కార్మికుల పరిస్థితి అగమ్యగోచరం

----రైతు వ్యతిరేక నూతన విత్తన,విద్యుత్తు చట్టాలను ఉపసంహరించాలి----29 కార్మిక చట్టాలను కొనసాగించాలి----వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి---ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్----రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో- నిరసన ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాధె నవీన్):కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలతో రైతుల కార్మికుల పరిస్థితి ఆందోళన కరంగా మారిందని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్,నూతన విత్తన,విద్యుత్తు చట్టాలను,వి బి జి రామ్ జి పథకాన్ని ఉపసంహరించాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్)అఖిలభారత కార్మిక సంఘాల వేదిక (ఏఐసిటియు),అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య (ఏ ఐ ఏడబ్ల్యూ ఎఫ్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక కర్షక కూలీల వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న సరైన ధర లేక మార్కెట్ దోపిడీకి గురై దివాలా తీస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అలాంటి రైతాంగాన్ని కాపాడటానికి పంటల మద్దతు ధర చట్టం చేయకుండా తాత్సారం చేస్తూ రైతులకు హాని కలిగించే విధంగా ఇతర కంపెనీలకు కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూరే విధంగా నూతన విత్తన చట్టాన్ని అలాగే కేంద్ర విద్యుత్ చట్టాన్ని తీసుకురావడం అన్యాయం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు కనీసం వంద రోజులు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సైతం సరిగ్గా అమలు చేయకుండానే వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా మార్చి గత చట్టానికి తూట్లు పొడిచిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఇలాంటి విధానాలను మానుకోవాలని




లేకపోతే ప్రజా పోరాటాలతో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ...కార్మిక వర్గానికి ఎంతో ఉపయోగకరంగా ఉండే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడంతో కార్మిక హక్కులను హరించి పెట్టుబడుదారులకు అనుకూలంగా మార్చినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక హక్కులను కాపాడుతామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకురావడం దారుణం అన్నారు ఇప్పటికైనా అలాంటి చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఏఐసిటియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్ ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు సుంచు జగదీశ్వర్ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ సాగర్ కార్మిక రైతు సంఘాల జిల్లా నాయకులు తాటికాయల రత్నం ఐతం నాగేష్ గణిపాక ఓదెలు మహమ్మద్ మహబూబ్ పాష మహమ్మద్ మాశూక్ ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ జక్క అశోక్ మార్త నాగరాజు మార్తసుధ యాదగిరి లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మల్లెలమడుగు లో విద్యుత్ సమస్యలపై ప్రజా బాట

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విద్యుత్ అధికారులు సర్పంచ్ అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్, జనవరి/11 మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ అధికారులు గ్రామ సర్పంచ్‌తో కలిసి ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వీధిని సందర్శించి తక్కువ వోల్టేజ్, తరచూ కరెంటు అంతరాయం, పాత విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ సంబంధిత సమస్యలను గ్రామస్తుల నుంచి తెలుసుకున్నారు.గ్రామ సర్పంచ్ మచ్చ నర్సింహారావు మాట్లాడుతూగ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సదుపాయాలు మెరుగుపడితేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము రాఘవులు .ఆవుల రవి రాగం మల్లయ్య. దండి రాములు.విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూడ క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను వెంటనే సరిచేసే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ ప్రజా బాట కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మణిదీప్, ఫోర్ మెన్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ పెద్దిరాజు, లైన్మెన్ శ్రీనివాస్, సుబ్బారావు పాల్గొన్నారు. కార్యక్రమానికి గ్రామస్తులు మంచి స్పందన చూపుతూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు

# పండుగ వేళల్లో ఇండ్లకు తాళాలు వేసి వెళ్తున్నారా జాగ్రత్త.

ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం.పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాప్రజా గొంతుక న్యూస్/రామగుండం/రిపోర్టర్ నూక రాందాసు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి,సీసీటీవీ కెమెరాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలి,ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు, సెలవులు, వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,చోరీలు ,ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో సూచించారు.ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు,కిటికీలు, గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు.అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా, రికార్డింగ్ జరుగుతోందా,నైట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు.సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు,ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ పేర్కొన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలైతే మొబైల్ ఫోన్ యాప్ ద్వారా లైవ్ ఫుటేజ్ వీక్షించే విధంగా ముందుగానే సెటప్ చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే విషయాన్ని పొరుగువారికి లేదా నమ్మకమైన వ్యక్తికి ముందుగా తెలియజేయడం, అవసరమైతే సంప్రదింపు ఫోన్ నంబర్ ఇవ్వడం భద్రతకు మరింత దోహదపడుతుందని తెలిపారు.రాత్రి సమయాల్లో ఇంటి వెలుపల లైట్లు వెలిగేలా టైమర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే అనుమానం కలగకుండా ఉంటుందని వివరించారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,లేదా డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు.ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.





# ఆకుల మైలారం గ్రామానికి ఎంపీ నిధుల తో రోడ్లు

ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో ఆకులమైలారం గ్రామానికి విముక్తి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఆకల మైలార గ్రామంలో ఎంపీ.కొండ విశ్వేశ్వర్ రెడ్డి (ఎంపీ నిధులతో) సహకారంతో ఈరోజు మన ఆకుల మైలారం గ్రామంలో సిసి రోడ్లు వేయటం. అర్చన కృష్ణ కుమార్ ఇంటి నుండి కొండోజు జగన్ చారి ఇంటి గల్లి వరకు రోడ్డు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, నరేష్ , ఉప సర్పంచ్ సురేష్ సీనియర్ నాయకులు అర్చన వెంకయ్య , పాండు, జితేందర్ రెడ్డి, నారన్ రెడ్డి, రెడ్డికాళిదాస్, కృష్ణ కుమార్, వార్డు సభ్యులు శ్రీనివాస్, రాధిక, రాజు, శ్రీశైలం శ్రీకాంత్ రితికేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 10)సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాసభకు సంఘీభావంగా ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్ సమీపంలో మణికంఠ టౌన్ షిప్ నుంచి ప్రారంభమై కొత్త బస్టాండు, శంకర్ విలాస్ సెంటర్, కల్నల్ సంతోష్ బాబు విగ్రహం,పిఎస్ ఆర్ సెంటర్, ఖమ్మం క్రాస్ రోడ్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



# రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్ గౌరి శ్రీనువాస్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ )చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో గ్రామ మెయిన్ రోడ్డు కిరువైపుల ఉన్న పనికి రాని చెట్లను తొలగించడం,రోడ్డును వెడల్పు చేసే కార్యక్రమాలు చేపట్టారు.అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా గుంతలను మట్టితో పూడ్చడం జరుగుతుందని గ్రామంలోకి వచ్చేటువంటి వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టామని గ్రామ సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మరియు ఉపసర్పంచ్ సుర్కంటి అనుప్ రెడ్డి తెలియజేశారు.రోడ్డు కిరువైపుల చెట్లతో నిండిపోవడం వల్ల రోడ్డు ఇరుకుగా మారిందని వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని దీన్ని గ్రహించి రోడ్డు ప్రక్కల చెట్లను తొలగించడం చేస్తున్నామని తెలియజేశారు ఈ విధంగా చేయడం వల్ల రోడ్డు వెడల్పు అవుతుందని వాహనాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలియజేశారు రోడ్డు ఇరువైపులా చెట్లను మట్టి కుప్పలను తొలగించడం రోడ్డును వెడల్పుగా చేస్తున్న సందర్భంగా గ్రామ ప్రజలు వారిని అభినందిస్తున్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు సుంకరి శ్రీను,పాక రాము,దేశెట్ల చైతన్య,,గట్టు ప్రశాంత్,దోనూరి కిరణ్ రెడ్డి,బొమ్మ శ్వేత,ఊదరి రమేష్,బొమ్మ అమరావతి,ఫాతిమా బీ, కారోబార్ చింతకింది రమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది బొమ్మ బిక్షం చీమర్ల గాలయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు



జగిత్యాల జిల్లా జనవరి 10 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈ రోజు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలపై విస్తృత తనిఖీలు నిర్వహించటం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గాలిపటాల దుకాణాలు, స్టేషనరీ షాపులు మరియు తాత్కాలిక విక్రయ కేంద్రాలను పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా చైనా మాంజా వలన మనుషులకు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు మరియు చిన్నారుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం ఉందని దుకాణదారులకు వివరించడం జరిగింది.అలాగే, ఎవరైనా నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి హెచ్చరించడం జరిగింది

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

–ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైన ఘటన శనివారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు...నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని మహీంద్రా షోరూం ఎదుట మిర్యాలగూడ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సుని క్రాస్ చేస్తూ అతను నడిపే ద్విచక్ర వాహనం ఒక్కసారిగా అదుపుతప్పడంతో రోడ్డు ప్రమాదం అదే ప్రాంతానికి చెందిన హేవంత్ రెడ్డి (24)తలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 అంబులెన్సు కు సమాచారం అందించారు. స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి సరిత, పైలట్ రషీద్ హుటాహుటీన సంఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కోసం మిర్యాలగూడ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.



# సోయం కుటుంబ వేడుకలో సందడి ఓణీల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ జనవరి/ 11మండల పరిధిలో గల మామిళ్ళ వాయి గ్రామానికి చెందిన సోయం రామారావు, స్వరూప దంపతుల కుమార్తె చిన్నారి సబిత ఓణీల అలంకరణ వేడుకను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆనందోత్సాహాల నడుమ సంప్రదాయ పద్ధతుల్లో ఈ శుభకార్యానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ శుభవేళకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చిన్నారి శ్రీ సాయి స్నేహపూర్వకంగా ఆశీర్వదించి, సోయం కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి భవిష్యత్తు సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , మల్లెల మడుగు గ్రామ సర్పంచ్ మచ్చా నరసింహారావు ఓరుగంటి రమేష్ బాబు .గాదెకేశ్వర్ రెడ్డి, ఆవుల రవి. విజయ్. సహా మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొని వేడుకకు మరింత వైభవాన్ని చేకూర్చారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం11
జనవరి2026



## విద్యుత్ షాక్ తగిలిన పేషెంట్,కు ఆర్థిక సహాయం అందజేసిన...

గద్వాలసోషల్,రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు.ప్రజా గొంతుక జిల్లాస్టాఫ్ రిపోర్టర్,ఎద్దులదేవేందరరెడ్డిజోగులాంబ గద్వాల మహబూబుతండ్రినజీరునివాసంజమ్మిచేడు గ్రామం వయసు(40) సంవత్సరాలు. ఈయన ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లోప్రవైట్,గాడైలీలేబరుగా పనిచేస్తూ జీవనం కొనసాగించుతుండగా గత నెలలో ఎలక్ట్రికల్ వర్క్ చేస్తుండగా 11కెవి విద్యుత్తు తీగలు తగిలి కరెంటుషాక్,తోకుడిభుజంపైమూడురంధ్రాలు పడ్డాయి. కుడిచెయ్యిమధ్యనవేలు అరచేతిలోకరెంటుషాకు తగిలిరంధ్రంపడినందుకుఆసుపత్రికివెళ్లిడాక్టర్లను సంప్రదించగా దీనికి సంబంధించిమూడుసర్జరీ లు చేయాలని డాక్టర్స్ చెప్పారు.ఇప్పటికిఒకసారి సొంత ఖర్చులతోసర్జరీచేయించుకున్నారు.సర్జరీనిమిత్తంఇప్పటికేరూ150,000లు హాస్పిటల్ ఖర్చులు అయినాయనిఇంకారెండు సర్జరీలకు అవసరం అయ్యేరూపాయలుతనతోలేవనిఆసుపత్రిఖర్చులకు సోషల్మీడియాలో విషయం తెలుసుకుని గద్వాలసోషల్.రెస్పాన్సిబిలిటీ టీంనుకలిసిఆర్థిక సహాయంచేయమని,రిక్వెస్ట్ చేయడంతోసోషల్ రెస్పాన్సిబిలిటీ.టీంసభ్యులుజమ్మిచేడుగ్రామంకు వెళ్లి మహబూబ్ ను పరామర్శించి సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా రూ51,000రూపాయలు టీం సభ్యుల చేతుల మీదుగాఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోకృష్ణ,నగేష్,మురళి,సంజీవ్,బెంజావేను,నావజ్,రామన్న,మహబూబ్,అశోక్ తదితరులుపాల్గొన్నారు

## సీఎం కప్2025 (2వ ఎడిషన్) టార్చ్ క్రీడాజ్యోతి ర్యాలీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్2025 (2వ ఎడిషన్) కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో టార్చ్ / క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన & క్రీడల శాఖ అధికారి ఏ. సురేష్ తెలిపారు. ఈ ర్యాలీని పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రారంభించనుండగా, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఏసీపీ, రెవెన్యూ అధికారులు, ఆర్డీఓ, ఎంపీడీఓలు, తహసీల్దార్లు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొననున్నారు.ఈ టార్చ్ / క్రీడాజ్యోతి ర్యాలీ 12-01-2026 సోమవారం ఉదయం 10:00 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్దపల్లి నుంచి ప్రారంభమై బస్టాండ్, పెద్దపల్లి వరకు కొనసాగుతుంది. అనంతరం నిర్ణీత మార్గంలో కమాన్‌పూర్, రామగిరి, మంథని, ముత్తారం, కల్వశ్రీరాంపూర్, ఓదెల, సుల్తానాబాద్ మండలాల మీదుగా ర్యాలీ కొనసాగించబడుతుంది.యువతలో క్రీడా అవగాహనను పెంపొందించడం, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిల్లా యువజన & క్రీడల శాఖ కోరింది.




## శివ సాయి రైస్ మిల్లు పై దుష్ప్రచారం తగదు

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 10)సూర్యాపేట:శివ సాయి రైస్ మిల్లు పై దుష్ప్రచారం తగదని నిర్వాహకులు మురళీధర్, శ్రీకాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు వద్ద నుంచి ఎటువంటి ధాన్యం కొనుగోలు చెయ్యలేదని అన్నారు. అలాంటప్పుడు రైతులకు డబ్బులు చెల్లించాలని ఆరోపణలో ఏ మాత్రం వాస్తవం లేదని, కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. శుక్రవారం రైస్ మిల్లు వద్ద హంగామా చేసిన వారు రైతులు కాదని తెలిపారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సూర్యాపేట పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## బీసీలకు 42 శాంతం రిజర్వేషన్లు కల్పించాలి



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్)చౌటుప్పల్ మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో 42% రిజర్వేషన్ అమలు చేసిన తరువాతనే మున్సిపల్, జడ్పిటిసి, ఎంపీటీసీ ఎలక్షన్లకు వెళ్లాలని సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలా వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మాయమాటలు చెప్పి గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళ్లిందని,వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుంటే ఊరుకునేది లేదని అన్నారు. ప్రభుత్వానికి బీసీలు రాబోయే కాలంలో బుద్ధి చెప్తారని అన్నారు.42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఇలానే కాలయాపన చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్ద దించే వరకు బీసీలు ఉద్యమిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగ్గిళ్ళ సతీష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మార్గం శివకృష్ణ యాదవ్, ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బిక్షపతి, ఆంజనేయులు గౌడ్ పవిత్ర నాయకుడు పాల్గొన్నారు.



## పట్టణ పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ పద్మశాలీలకు అనేక రంగాల్లో అందుబాటులో ఉండి, చేనేత వర్గానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. రకరకాలుగా ప్రభుత్వం నుంచి వచ్చే ఏ విషయంలోనైనా నేను సానుకూలంగా ఉండి మీకు ప్రభుత్వం నుంచి ఏ పనులు ఉన్న పరిష్కరించి మీకు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొక్కుల సురేందర్, ప్రధాన కార్యదర్శి, పాము బాల్ నర్సయ్య, ఉపాధ్యక్షుడు గోనెహరి, ఆడకు వెంకటయ్య, తడకపల్లి చందు, గోనె లక్ష్మీనారాయణ, కూరపాటి మధుసూదన్,, మల్లిపెద్ది మురళి, దాసరి బాలరాజు, బొడ్డు గౌరీనాథ్, ఆడెపు యాదగిరి, మల్లిపెద్ది సంతోష్ పద్మశాలి కులస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు: డాక్టర్ కె. శ్రీధర్





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయ కళకు ప్రోత్సాహం అందించడంతో పాటు సిబ్బందిలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోటీల్లో ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, సపోర్టింగ్ స్టాఫ్‌తో పాటు ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆకట్టుకునే రంగురంగుల ముగ్గులతో సందడి చేశారు. మహిళా సిబ్బంది ప్రత్యేక ఉత్సాహంతో పాల్గొనగా, పండుగ వాతావరణం ఆసుపత్రి ప్రాంగణం అంతటా కనిపించింది. పోటీల అనంతరం గెలుపొందిన వారిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ అభినందించి బహుమతులు అందజేశారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమునతో పాటు ఆసుపత్రి సిబ్బంది హాజరై వేడుకలను విజయవంతం చేశారు. సంక్రాంతి పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా జరిగిన ఈ ముగ్గుల పోటీలు అందరి మనసులను ఆకట్టుకున్నాయి.



## దంతన్ పల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ.

ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి10 :మెదక్ జిల్లా. శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు గజేంద్రుల నర్సింలు ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమనికి రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ వారి కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములు వారి కార్యవర్గం పాల్గొన్నారు.పద్మశాలి సంఘ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పద్మశాలి సంఘం అధ్యక్షులు గజేంద్రుడు నర్సింలు అన్నారు.

## సినిమా టికెట్ ధరలు సామాన్యుడిపై మరో భారం

వినోదం పేరుతో దోపిడీ ప్రభుత్వం మేలుకోవాలిసిపిఎం పార్టీ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు సత్తుపల్లి జనవరి 10 ప్రజా గొంతుకు న్యూస్:సినిమా అనేది సామాన్య ప్రజల జీవితంలో భాగమైన వినోదం. కానీ నేటి పరిస్థితుల్లో సినిమా థియేటర్‌కు వెళ్లడం ఒక ఆర్థిక సవాలుగా మారింది. మల్టీప్లెక్స్‌లలో పెరిగిపోయిన టికెట్ ధరలు సామాన్యుడి జేబును ఖాళీ చేస్తున్నాయి. వినోదం కోసం వెళ్లిన ప్రేక్షకుడు




దోపిడీకి గురవుతున్నాడన్న భావన ప్రజల్లో బలంగా నెలకొంది.రూ.300 నుంచి రూ.500 వరకు టికెట్ ధరలు వసూలు చేయడం సాధారణమైపోయింది. దీనికి తోడు థియేటర్లలో ఆహార పదార్థాల ధరలు మరింత షాక్ ఇస్తున్నాయి. ఒక కుటుంబం కలిసి సినిమా చూడాలంటే కనీసం వెయ్యి రూపాయల ఖర్చు తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు థియేటర్లకు వెళ్లడం మానేస్తున్నారు.ఇది కేవలం ప్రేక్షకుల సమస్య మాత్రమే కాదు. దీని ప్రభావం సినీ పరిశ్రమపైనా పడుతోంది. థియేటర్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. చిన్న, మధ్యస్థాయి సినిమాలు ప్రేక్షకుల దృష్టికి కూడా రాకుండా పోతున్నాయి. చివరికి భారీ బడ్జెట్ సినిమాలకే ప్రమాదం పొంచి ఉంది. ప్రేక్షకుడిని దూరం చేస్తూ పరిశ్రమ ఎలా బతుకుతుంది అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.ఇంతటి పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం మౌనంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్న ఈ సమస్యపై ఎందుకు స్పందించడంలేదు? ధరల నియంత్రణ అనేది ప్రభుత్వ బాధ్యత కాదా? నిత్యావసర వస్తువులకే కాదు, ప్రజల సాంస్కృతిక హక్కుల పరిరక్షణ కూడా పాలకుల కర్తవ్యమే.ప్రభుత్వం తక్షణమే సినిమా టికెట్ ధరలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలి. సాధారణ సినిమాలకు సరసమైన ధరలు ఖరారు చేయాలి. ప్రత్యేక సాంకేతికత ఉన్న సినిమాల పేరుతో జరుగుతున్న అధిక వసూళ్లకు అడ్డుకట్ట వేయాలి. థియేటర్లలో ఆహార పదార్థాల ధరలపైనా నియంత్రణ అవసరం.ప్రజలు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నారు. ఈ ఆగ్రహం రేపు ఉద్యమంగా మారినా ఆశ్చర్యం లేదు. వినోదం కూడా ప్రజల హక్కే అన్న సత్యాన్ని ప్రభుత్వం గుర్తించాల్సిన సమయం వచ్చింది. సినిమా టికెట్ ధరల దోపిడీకి తక్షణమే బ్రేక్ చేయాలని అన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లోసెయింట్ థెరిస్సా విద్యార్థికి ప్రథమ స్థానం



ప్రజా గొంతుకు ప్రతినిధి / ఆత్మకూరు (జనవరి10) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం లోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో చదువుతున్న విద్యార్థి మిరియాల చరణ్ ,కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటాడు. మిరియాల చరణ్ తన గైడ్ టీచర్ సనిష్ కె. సజీవ్ మార్గదర్శకత్వంలో “ఇన్-హోమ్ వేస్ట్ అవాయిడ్ బకెట్ కంపోస్ట్ మేకర్” అనే వినూత్న ప్రాజెక్టును ప్రదర్శించాడు. గృహ వ్యర్థాలను తగ్గిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే ఈ ప్రాజెక్ట్ న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుని మొదటి బహుమతిని పొందారు.ఈ సందర్భంగా విద్యార్థి మిరియాల చరణ్‌ను సెంట్ థెరిస్సా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జాయిస్, గైడ్ టీచర్ సనిష్ కె. సజీవ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీలో పాఠశాలకు ఖ్యాతి తీసుకురావడంతో విద్యార్థి ప్రతిభపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సంక్రాంతి సందర్భంగా ప్రజల జాగ్రత్తగా ఉండాలి.




పలు సూచనలు జారీచేసిన సుల్తానాబాద్ పోలీస్ శాఖ.ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు

సంక్రాంతి సందర్భంగా ప్రజల ప్రాణాలు, దొంగతనాల నుండి రక్షణ దృష్ట్యా సుల్తానాబాద్ సర్కిల్ పోలీసు శాఖవారు ఒక పత్రిక ప్రకటనలో పలు సూచనలు చేశారు .చైనా మంజా వినియోగం నిషేధం.చైనా మంజా (నైలాన్/సింథటిక్ మంజా, గాజు/లోహపు పొడి పూత ఉన్న తాడు) విక్రయం, నిల్వ, రవాణా, వినియోగం పూర్తిగా అక్రమం శిక్షార్హం.ఈ మంజా వల్ల ద్విచక్ర వాహనదారులకు మెడ, ముఖం వద్ద తీవ్రమైన గాయాలు, ప్రాణనష్టం, పక్షులు జంతువులకు లోతైన గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయి. పౌరులు కేవలం పత్తితో చేసిన సాంప్రదాయ దారాలను మాత్రమే ఉపయోగించాలి, రహదారులు, విద్యుత్ తీగలు, భరిదారుల సమీపంలో గాలిపటాలు ఎగరేయరాదు.చైనా మంజా అమ్మకం/కొనుగోలు/నిల్వ/రవాణా గమనించినవారు వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కి ఫిర్యాదు చేయగలరు.పిల్లల అపహరణపై అప్రమత్తత.పండుగ రోజుల్లో జనసమ్మర్దం, రద్దీ ప్రదేశాలలో పిల్లలను ఒంటరిగా వదిలేయకుండా తల్లిదండ్రులు, సంరక్షకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. బస్ స్టాండ్లు, రైలు స్టేషన్లు, మార్కెట్‌లు, జాతరలు, గాలిపటాల మైదానాలు వంటి ప్రాంతాలలో పిల్లలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. పిల్లలకు అపరిచితుల నుంచి బహుమతులు, స్వీట్లు, గిఫ్ట్‌లు తీసుకోవద్దని, ఎవరి వెంటనైనా వెళ్లకూడదని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలనే అవగాహన ఇవ్వాలి. ఏదైనా పిల్లల అపహరణ అనుమానం, పిల్లలు కనిపించకపోవడం వంటి ఘటనలు వెంటనే 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయవలసిందిగా కోరారు.రహదారి భద్రతా నియమాలు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాలలో సీటు బెల్ట్ ధరించాలి. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరం; ఇటువంటి చర్యలకు భారీ జరిమానాలు, లైసెన్స్ రద్దు, జైలు శిక్షలు విధించబడతాయి. అతివేగం, సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ రైడింగ్, మొబైల్‌తో మాట్లాడుకుంటూ వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు కలిగించే చర్యలు; వీటిపై పోలీస్ కఠినంగా చర్యలు తీసుకుంటారు. వాహన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్, పియుసి) సరైనవిగా, సమయానికి నవీకరించబడినవిగా కలిగి ఉండాలి. దొంగతనం వంటి నేరాలపై హెచ్చరిక.సంక్రాంతి సందర్భంగా ఇంటి వద్ద నుంచి బంధువుల ఇళ్లకు, పర్యటనలకు వెళ్లే సమయంలో అనేక ఇళ్లు ఖాళీగా ఉండడం వల్ల చోరీ, దొంగతనాలు, దొంగలు గమనించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇంటిని లాక్ చేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు, బయట గేట్లు బిగించి ఉన్నాయో లేదో మరోసారి తనిఖీ చేసుకోవాలి; విలువైన నగదు, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు సురక్షిత స్థలాల్లో, బ్యాంకు లాకర్‌లలో ఉంచడం మంచిది.ఇంటి పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, వాహనాలు, అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే స్థానిక బీట్ పోలీసు/పెట్రోలు కార్లకు సమాచారం ఇవ్వాలి. వాణిజ్య స్థాపనలు, గోల్డ్ షాపులు, ఫైనాన్స్ సంస్థలు సీసీటీవీ, అలారమ్ వ్యవస్థలను నిలకడగా పనిచేసేలా చూసుకోవాలి.రాత్రి సమయంలో డబ్బు ఎక్కువగా నిలువ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పోలీసు విజ్ఞప్తి.సంక్రాంతి పండుగను ఆనందంగా, సురక్షితంగా, చట్టబద్ధంగా జరుపుకొనేందుకు తెలంగాణ పోలీసు ప్రజలందరితో పాటుగా నిలిచివుంటుంది.చైనా మంజా వినియోగం, రహదారి ప్రమాదాలు, పిల్లల అపహరణ, ఆస్తి నష్టాలు వంటి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సమస్త ప్రజలకు విజ్ఞప్తి. అత్యవసర పరిస్థితుల్లో 100, ట్రాఫిక్ సంబంధిత సమస్యలకు పోలీసు హెల్ప్‌లైన్, అలాగే అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, వాట్సాప్ నంబర్ల ద్వారా సమాచారం అందజేసి పోలీసు సేవలను వినియోగించుకోవలసిందిగా సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ,ఎస్సై చంద్ర కుమార్ లు కోరారు.

## పండుగలకు ఊరేళ్తున్నారా ఈ జాగ్రత్తలు పాటించండి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్



ప్రజాగొంతుక /మహబూబాబాద్ /జనవరి/10సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక మంది తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు కూడా పోలీసులకు సహకరించి భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి మహబూబాబాద్ జిల్లా పోలీసుల సూచనలు. జిల్లాలోని కాలనీలు, ఇళ్లు, షాపులు, అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో లేని సమయంలో నమ్మకమైన ఇరుగుపొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను ద్విచక్ర వాహనాల డిక్కీలు లేదా కార్లలో వదిలివేయరాదు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా మీతో పాటు తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గేటుకు తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు పడే అవకాశం ఎక్కువ ఉంది. ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిది. ఇంటి ముందు చెత్త, పత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూడాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.విలువైన వస్తువులు, ఆర్థిక విషయాలను ఇతరులతో పంచుకోవద్దు.వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ తప్పనిసరిగా వేయాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవచ్చు. ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ లేదా నాణ్యమైన సెక్యూరిటీ లాక్ వాడాలి. సీసీ కెమెరాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలి, డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచాలి.హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా మొబైల్ నుంచే ఇంటిని ప్రత్యక్షంగా చూడవచ్చు. దృఢమైన తలుపులు, నాణ్యమైన గ్రిల్స్‌తో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకోవాలి. కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.ప్రజలు పోలీస్ గస్తీకి సహకరించాలి, బీట్ కానిస్టేబుల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి. అనుమానితుల కదలికలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి. ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.కాలనీవాళ్లు కమిటీలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలి.అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి.సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలు షేర్ చేయకపోవడం మంచిది.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్‌ను పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి అనుమానాస్పద కదలికలపై డయల్ 100 లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి.

## నేడు మంత్రుల పర్యటన రూ.175 కోట్ల అభివృద్ధిపనులకుశంఖుస్థాపన

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం నగరంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు రామగుండంలో మంత్రులు పర్యటించి, నగరంలోని వివిధ డివిజన్లలో చేపట్టబోయే రూ.80 కోట్లు 52 లక్షల విలువైన అభివృద్ధి పనులకు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా యూఐడీఎఫ్ నిధులతో చేపట్టనున్న రూ.88 కోట్లు 90 లక్షల విలువైన నీటి సరఫరా పైప్‌లైన్ నిర్మాణాలకు, అలాగే రహదారులు & భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న రూ.6.5 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.అనంతరం గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం ఇండ్లు, పట్టాలు, రెండు పడకగదుల ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల రావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, తానిపర్తి భాను ప్రసాద్, ఎల్. రమణ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. లబ్ధిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.



## తెలంగాణ ఉద్యమ కారుల హామీలను వెంటనే అమలు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర మహాసభలోటి యు జెఏసి రాష్ట్ర తుమ్మల ప్రపుల్ రాం రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 10)సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఉద్యమ కారుల జెఏసి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జెఏసి జిల్లా ఇంచార్జ్ పిడమర్తి లింగయ్య అధ్యక్షతన రాష్ట్ర మహాసభ జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో 1200 మంది అమరులైతే 400 మందినే గత ప్రభుత్వం ఆదుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని పేర్కొన్నారు. ఉద్యమకారుల హామీలను అమలు చేయకపోతే అసెంబ్లీ ను ముట్టడించాలని హెచ్చరించారు.తెలంగాణ సాయుధ పోరాటం తరహాలో ఉద్యమించాలని తెలంగాణ ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను జంగు సిపాయి ఉద్యమకారులుగా గుర్తించాలని, ఉద్యమకారులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంకుశ ఉపా చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ ఉద్యమ చరిత్రను పాఠ్యాంశంను చేర్చాలని, మారోజు వీరన్న స్మృతి వనంను ఏర్పాటు చేయాలని, కేజీ నుంచి కేజీ వరకు ఉచిత విద్య, వైద్యం ను, ఖాయిలపడ్డ పరిశ్రమలను పునరుద్దరించాలని మహాసభలో తీర్మానించారు. కార్యక్రంలో తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం టి యు జెఏసి రాష్ట్ర నాయకులు చంద్రన్న ప్రసాద్, మోహన్ బైరాగి, తెలంగాణ ఉద్యమ కారులు చెరుకు సుధాకర్, బహుజన గాయకురాలు విమలక్క, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి,సిఇవో తాడోజు శ్రీకాంత్ రాజు, డాక్టర్ పృథ్వి రాజ్ యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు కె, ధర్మార్జున్,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు



## మాజీవైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ ను పరమర్శించిన టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామ్ చందర్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ 10 01 2026 మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కుమారుడు ఎలేందర్ గౌడ్ హఠాన్మరణం చెందడంతో తీవ్ర శోక సంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ ను కలిసి పరమర్శించిన టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామ్ చందర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి ఓదార్పు అందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జెగ్గ అశోక్ గౌడ్,మెదక్ జిల్లా బిసి సంఘం నాయకుడూ శివకృష్ణ గౌడ్, నర్సాపూర్ బీసీ సంఘం ఇన్చార్జి నలచేరువు నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.



## దంతన్ పల్లి సర్పంచ్ నిసన్మానించిన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 10 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతాన్ పల్లి గ్రామ సర్పంచిగా పద్మశాలి గ్రామ అధ్యక్షులు, మరియు రాష్ట్ర పద్మశాలి సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షులు గజేంద్రుల మమత నర్సింలు ను శాలువాతో ఘనంగా సత్కరించిన రాష్ట్ర పద్మశాలి సంగం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు మ్యకల జయ రాములు, కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం11 జనవరి2026

# పొలాల్లో దుక్కి దున్నే వేళ పక్షుల కనువిందు...




**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా యాసంగి పంటల సీజన్ ఉత్సాహంగా కొనసాగుతోంది. రైతులు పొలాల్లో దుక్కి దున్నే పనులను ముమ్మరంగా చేపడుతుండగా, ఆ దృశ్యాలు ప్రకృతి సోయగాన్ని చాటుతున్నాయి. ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నే సమయంలో మట్టిలో నుంచి బయటపడే పురుగులు, కీటకాలను ఆహారంగా చేసుకునేందుకు తెల్లని పక్షులు గుంపులుగా చేరి సందడి చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఎగురుతూ, నేలపై కూర్చుంటూ ఆహారం వెతుక్కుంటున్న పక్షుల కదలికలు రైతులకే కాదు, దూరం నుంచి చూస్తున్న వారికి కూడా కనుల పండువగా నిలిచాయి. నీటితో నిండిన పొలాలు, చుట్టూ పచ్చని చెట్లు, వాటి మధ్య ట్రాక్టర్ చుట్టూ తిరిగే పక్షుల సమూహం సహజ వ్యవసాయానికి ప్రతీకగా కనిపించింది. ఈ దృశ్యం ప్రకృతివ్యవసాయం మధ్య ఉన్న అనుబంధాన్ని మరోసారి గుర్తు చేస్తూ, రైతులకు ఉత్సాహాన్ని కలిగించింది. యాంత్రిక వ్యవసాయంతో పాటు ప్రకృతి సహకారం కూడా ఎంత ముఖ్యమో చాటే ఈ సంఘటన గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.

# వ్యాధులనుండి పశువులను కాపాడుకుందాం..

## ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం



ప్రజా గొంతుక నర్మెట్టమండలంనర్మెట్ట మండలంలోని కన్నబోయిన గూడెం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగినది.ఇట్టి శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బానోతు రమేష్ ప్రారంభించడం జరిగినది. శిబిరానికి 65 పశువులు రాగ వాటికి స్థానిక డాక్టర్ కొర్ర జితేందర్ నాయక్ వాటికి గర్భకోశావ్యాధుల నిర్ధారణలు చేసి చికిత్సలు చేయడం జరిగినది. దుడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగినది.ఉద్దేశించి డాక్టర్ జితేందర్ నాయక్ మాట్లాడుతూ పాడి రైతులు పశువులకు మినరల్ మిక్సర్ క్యాల్షియం విధిగా వాడాలని తద్వారా పశువులు సమయానికి వచ్చి చూడి నిలిచే శాతం ఎక్కువగా ఉంటుందని అదేవిధంగా గ్రామాలలో గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలని పాడి రైతులకు సూచించడం జరిగినది. ఇట్టి శిబిరానికి పశుగణాభివృద్ధి సంస్థ ఏ జైపాల్ రెడ్డి ,స్థానిక విజయ పాల కేంద్రం అధ్యక్షులు జె వివో కే సుభద్ర, ఉపసర్పంచ్ కీర్తి మధు, వెటర్నరీ అసిస్టెంట్ ఎం శివ నాగరాజు, గోపాల మిత్రులు డి శ్రీనివాస్ కే నాగేష్ ,పశుమిత్ర శ్రీలత మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను భారత కమ్యూనిస్టు పార్టీయే కాపాడుతుంది




**ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్** మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం సిపిఐ శతాజయంతి ఉత్సవాలను జిల్లా నాయకత్వంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డి కలవేని శంకర్ వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ బహిరంగ లో వారు మాట్లాడుతూ ఈనెల 18 వ తారీకు నా ఖమ్మంలో జరిగే బహిరంగ సభకి తరలిరావాలని పిలుపునిచ్చినారు సింగరేణి కార్మికులు వర్కర్స్ యూనియన్ ని ఆనాడు సింగరేణిలోనే కార్మిక సంఘం లేనినాడు సంఘం పెట్టి ఎన్నో కార్మిక సమస్యలు పరిష్కరించినాము మన ప్రాంతంలో ఒకనాడు,20,000 మంది ఉన్నాం ఇవాళ పర్మనెంట్ కార్మికులుగా 40000 మంది కాంటాక్ట్ కార్మికులకు 30000 మంది ఉన్నప్పటికీ ఈ సింగరేణి మీద ఆధారపడి కొన్ని లక్షలమంది ప్రజలు జీవిస్తున్నారు మరి సింగరేణి కాపాడుకోవాల్సిన బాధ్యత మన కమ్యూనిస్టు పార్టీపై ఎంతో ఉందని ఇప్పుడున్న.టిఆర్ఎస్ బిజెపి ఎమ్మెల్యేలు.ఒక్కళ్ళు కూడా సింగరేణి గురించి నోరు తెరిచి మాట్లాడలేదు కానీ మన కమ్యూనిస్టు పార్టీ నాయకులు మన రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు 47 వేల కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి సింగరేణి కంపెనీ కట్టాలని ఈ డిమాండ్ల మీద మాట్లాడం జరిగింది అంతేకాదు ఇయాల గ్రామాల్లో 14 లో ఉన్నటువంటి పేద ప్రజలకి ఏదైతే పెన్షన్ ఆనాడు గవర్నమెంట్ ఏర్పడే నాడు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందో ఆ పెన్షన్ ని అమలు చేయాలని కూడా జరిగింది మీ అందరూ అసెంబ్లీ జరిగిందని చూశారు అంటే ఇవాళ పేద ప్రజల పక్షాన కార్మిక వర్గం పక్షాన మాట్లాడేది మన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రంలో ఒకే ఒక ఎమ్మెల్యే ఉన్న కూడా కమ్యూనిస్టు పార్టీకి ఇవాళ ఈ సమస్యలన్నీ మీద అసెంబ్లీలో లేవనెత్తి మాట్లాడారు ఇతర పార్టీలో ఉన్నా ఎమ్మెల్యేలు ఒక్క మాట కూడా మాట్లాడలేదు రామకృష్ణాపూర్ లో గతంలో ప్రజలుసర్పంచ్ గా ఆదరించినారు మనందరికీ కూడా పట్టాలు వచ్చినాయి అందరు కూడా సొంత ఇల్లు ఏర్పాటు చేసుకునే అవకాశం వచ్చింది 10 సంవత్సరాల నుండి టీఆర్ఎస్ గవర్నమెంట్ ఆనాడు ఉన్నటువంటి ఎమ్మెల్యేలు కోట్ల రూపాయలు నిధులు మింగి రాష్ట్రాన్ని అప్పులుగా పాలు చేశారని ధ్వజమెత్తారు

### 4 లేబర్ కోడ్స్, విబి జీ రామ్ జీ చట్టం, జాతీయ విత్తన సవరణ బిల్లు, విద్యుత్ సవరణ

# బిల్లుల రద్దుకై పోరాటం:



**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 10** :కేంద్ర ప్రభుత్వ విధానాలపై జనవరి 8 నుండి 11 వరకు జిల్లా వ్యాప్తంగా పోరు యాత్ర,మెదక్ లో ఈనెల 8న ప్రారంభమైన కార్మిక కర్షక పోరుయాత్ర శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముకుల మీదుగా శివ్వంపేట మండల కేంద్ర చేరుకోవడం జరిగింది.జనవరి 19 న జిల్లా కేంద్రాల్లో సభలు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి ,కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విబి జీ రామ్ జీ చట్టం, జాతీయ విత్తన సవరణ బిల్లు, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై దేశ వ్యాప్త పోరాటం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి తెలిపారు. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై జనవరి 8 నుండి 11 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్మిక, కర్షక పోరుయాత్ర కొనసాగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడి దారుల కోసమే కేంద్ర ప్రభుత్వం సంస్కరణలను వేగంగా అమలు చేస్తుందన్నారు.2019లో తీసుకువచ్చిన లేబర్ కొడ్స్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తుందని తెలిపారు.శ్రమ శక్తి నీతి 2025 పేరుతో కార్మికుల ప్రయోజనాలను పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతుందని విమర్శించారు.2025 పార్లమెంట్ సమావేశాల్లో విద్యుత్ ఉత్పత్తి రంగంలో ప్రయివేట్ సంస్థలకు అవకాశాలు కల్పిస్తు చట్టం చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు.బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం నిర్ణయం చేసిందని అన్నారు.న్యూక్లియర్ లాయబులిటి బిల్లు ద్వారా తీసుకువచ్చి ప్రజలపై భారలు వేస్తుందని అన్నారు గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు జీవనోపాది కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు మొదలు పెట్టిందని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వీబీ జి రామ్ జి బిల్లు ఉపాధి కూలీల హక్కులను హరిస్తుంది. ఉపాధికి గ్యారంటీ లేకుండా చేస్తుందని ఆరోపించారు. పథకంలో ఉన్న మహాత్మా గాంధీ పేరును మార్చి జి రామ్ జి పేరుతో బిల్లు తేవడం ఎవ్వరి ప్రయోజనాలకోసమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారం మోపి పథకం అమలును రాష్ట్ర ప్రభుత్వాలపై నెట్టివేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల దయదక్షిణ్యాలపై ఆధారపడి ఉపాధి కూలీలు పని కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.గత 12 ఏండ్లుగా ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధిస్తుందని అన్నారు.కొత్త పథకం గ్రామీణ ప్రాంతంలో డిమాండ్ అదారిత హక్కుగా కాకుండా ప్రభుత్వం బడ్జెట్,నోటిఫికేషన్స్, టెక్నాలజీ లాంటి ఆంక్షలపై ఆధారపడుతుందని అన్నారు. ఇప్పటి వరకు గ్రామీణ ఉపాధి హామీ చట్టభద్ధమైన హక్కుగా ఉందని, కొత్త చట్టం వలన పరిపాలన నిర్వహణ అదారిత విధానంగా మారుతుందని తెలిపారు.దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలకు సగటున కల్పిస్తున్న పని దినాలు 51.6 రోజుల కంటే ఎక్కువ లేవనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. 100 రోజులు పని దినాలు పూర్తి చేసిన కుటుంబాలు 11 శాతనికి మించి లేవన్నారు.కొత్త చట్టం ప్రకారం ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా అమలు కాదని కేంద్ర ప్రభుత్వం నోటిఫైడ్ చేసిన ప్రాంతాలకే పరిమితం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వలన గ్రామీణ ప్రాంతంలోని వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, ఆదివాసులు, పెదప్రజలు నష్టపోతారని అన్నారు.కేంద్రం తెచ్చిన నూతన చట్టం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.నరేగా లో ఉన్నఉపాధి హామీ హక్కు అదారిత స్వభావన్నీ యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ సంస్థల్లో మతోన్మాద భావజాలన్నీ జోప్పిస్తుందని అన్నారు. రాజ్యాంగ బద్ద సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చుకుంటుందని అన్నారు.మతం ఆదారిత పరిపాలన చేయడం రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్దామని తెలిపారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలపై దాడి చేస్తుందని అన్నారు. లౌకిక దేశాన్ని హిందుత్వ అదారిత దేశంగా మార్చి పరిపాలన చేయాలని కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పెట్టుబడి దారులకుకరు చౌకగా అమ్మివేస్తుందని అన్నారు. ప్రజల సంపదను ఆధాని, అంబాని లకు కట్టాబేడుతుందని అన్నారు. దేశ ప్రజల ప్రయోజనాల కంటే పెట్టుబడి దారుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు.ప్రభుత్వసంస్థల్లోఅమలుఅవుతున్న రిజర్వేషన్స్ రద్దుచేయడానికికుట్రలుచేస్తుందనిఅన్నారు.కేంద్రశీ ప్రభుత్వసంస్థల్లో అమలు అవుతున్న సౌకర్యాలు తొలగించాడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ, ఆశ, మధ్యన భోజన,ఆటో , అంగన్వాడి యూనియన్ల నాయకులు రేణుక, గోపమ్మ , పద్మ, లక్ష్మి అనూష, శంకర్,బాబు, రాములు, బిక్షపతి నరసింహులు, దుర్గమ్మ కళావతి, సలీం ,గౌస్. నవీన,తదితరులు పాల్గొన్నారు.